APBIL/26/A4072.

గోదావరి భవిష్యత్ **వార్త**

గోదావరి స్పెషల్ బులిటెన్

తెలుగు దినపత్రిక

## న్యాయమూర్తులపై ఆగ్రహించిన పిటిషనర్..

న్యూఢిల్లీ: సుప్రీంకోర్టులో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. ఓ కేసు విచారణ సందర్భంగా పిటిషనర్ న్యాయమూర్తులపై తీవ్ర పదజాలంతో విరుచుకుపడ్డాడు. దీంతో కోర్టు హాలులో ఒక్కసారిగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అనంతరం నిందితుడు చేతిలో ఉన్న కేసు పత్రాల కట్టను న్యాయమూర్తుల డయాస్ వైపు విసిరేయడంతో భద్రతా అధికారులు వెంటనే అప్రమత్తమయ్యారు. పిటిషనర్‌ను బలవంతంగా కోర్టు హాలు నుంచి బయటకు తీసుకెళ్లారు. ఈ ఘటన న్యాయమూర్తులు జస్టిస్ కేవీ విశ్వనాథన్, జస్టిస్ అలోక్ అరాధే ధర్మాసనం కేసు విచారణ చేస్తున్న సమయంలో జరిగింది. అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన ఓ తీర్పును సవాల్ చేస్తూ పిటిషనర్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశాడు. నేడు విచారణ సందర్భంగా స్వయంగా హాజరై తన వాదనలు వినిపించే క్రమంలో అసాధారణంగా దూకుడుగా ప్రవర్తించాడు. వాదనలు ప్రారంభించిన వెంటనే 'లక్నో ఏసీపీపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని నేను ఆదేశిస్తున్నా' అంటూ న్యాయమూర్తులను ఉద్దేశించి వ్యాఖ్యానించాడు. దీంతో ఆశ్చర్యానికి గురైన జస్టిస్ కేవీ విశ్వనాథన్.. 'మీరు మమ్మల్ని ఆదేశిస్తున్నారా?' అని ప్రశ్నించారు. దీనికి స్పందించిన పిటిషనర్ 'నా తరపున చెప్పాల్సిందంతా చెప్పాను. అన్నీ రికార్డులో ఉన్నాయి' అని పేర్కొన్నాడు.

## కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలిసిన బీఆర్ఎస్ నేతల బృందం..

ఢిల్లీ: కేంద్ర ఎన్నికల సంఘాన్ని(ఈసీఐ) బీఆర్ఎస్ నేతల బృందం కలిసింది. ఢిల్లీకి చేరుకున్న నేతలంతా సర్ ప్రక్రియపై ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే తెలంగాణలో డబుల్, డూప్లికేట్ ఓట్ల తొలగింపు వంటి అంశాలను ఈసీఐ దృష్టికి తీసుకెళ్లారు. ఈసీఐని కలిసిన వారిలో బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నాయకుడు వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, పార్టీ ప్రధాన కార్యదర్శి సోమా భరత్ ఉన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఓటర్ జాబితాలో ఉన్న డబుల్, డూప్లికేట్ ఓట్లను గుర్తించి వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘాన్ని కోరారు. అలాగే ఓటర్ గుర్తింపు కార్డును ఆధార్‌తో అనుసంధానం చేయడం ద్వారా నకిలీ, ద్వంద్వ ఓట్ల సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని సూచించారు. అదే సమయంలో ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపైనా పలు సూచనలు చేసినట్లు బీఆర్ఎస్ నేతలు వెల్లడించారు. ఓటర్ జాబితాల ప్రక్షాళన పారదర్శకంగా, రాజకీయ పక్షపాతం లేకుండా జరగాలని ఈసీఐకి సూచించారు.

సంపుటి : 1 | సంచిక : 49 | జూలై 11 శనివారం 2026 | పేజీలు : 8 | వెల : 2 రూ.

# ఏపీ కేబినెట్ భేటీలో ఖాళీ కుర్చీలు.. ఐదుగురు మంత్రులు దూరం..!

సచివాలయం వేదికగా సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఏపీ కేబినెట్ భేటీ జరిగింది. ఈ భేటీలో అజెండాలోని 30 అంశాలపై మంత్రులు చర్చించారు. పలు కీలక ప్రతిపాదనలకు ఆమోదం తెలిపారు. అయితే వివిధ కారణాలతో పలువురు మంత్రులు కేబినెట్ భేటీకి దూరమయ్యారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌తో పాటుగా మంత్రులు నిమ్మల రామానాయుడు, కొండపల్లి శ్రీనివాస్, టీజీ భరత్ కూడా మంత్రిమండలి భేటీకి దూరంగా ఉన్నట్లు తెలిసింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఏపీ కేబినెట్ భేటీ శుక్రవారం జరిగింది. సచివాలయం వేదికగా ఆంధ్రప్రదేశ్ మంత్రి మండలి భేటీ అయ్యింది. ఈ సమావేశంలో ప్రధానంగా 30 అంశాలపై చర్చించినట్లు సమాచారం. గ్రామీణ ప్రాంతాలలో తాగునీటి సౌకర్యానికి ఉద్దేశించి మల్టీ విలేజ్ డ్రింకింగ్ వాటర్ స్కీమ్స్, ఎన్ఐఏ కేసుల విచారణ కోసం విశాఖపట్నంలో ప్రత్యేక కోర్టు ఏర్పాటు, తిరుపతి జిల్లాలో లాజిస్టిక్ పార్క్ వంటి అంశాలపై మంత్రివర్గ సమావేశంలో చర్చించినట్లు తెలిసింది. అలాగే సీఐఐ గ్లోబల్ లీడర్ షిప్ సెంటర్, ఈషా ఫౌండేషన్, ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థలకు భూకేటాయింపులపైనా చంద్రబాబు మంత్రులతో సమాలోచనలు జరిపినట్లు తెలిసింది. మరోవైపు వివిధ కారణాలతో ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ సమావేశానికి ఐదుగురు మంత్రులు దూరంగా ఉన్నట్లు సమాచారం. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కేబినెట్ భేటీకి గైర్హాజయ్యారు. అనారోగ్య కారణాలతో పవన్ కళ్యాణ్ ముంబై వెళ్తున్నట్లు తెలిసింది. ఇటీవలే ముంబైలో పర్యటించిన పవన్ కళ్యాణ్.. కోకిలాబెన్ ధీరూభాయ్ అంబానీ ఆస్పత్రిలో వైద్య పరీక్షలు చేయించుకున్నారు. రొటేటర్ కఫ్ గాయం, భుజాలలోని కండరాలు చిట్లి పవన్ కళ్యాణ్ ఇబ్బందులు పడుతున్నారు. అక్కడి వైద్యుల సిఫార్సుతో సర్జరీ చేయించుకోనున్నట్లు తెలిసింది. ఇందుకోసమే ఆయన ముంబై వెళ్తున్నారు. మరోవైపు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కూడా




కేబినెట్ భేటీకి అందుబాటులో లేరు. నారా లోకేష్ ప్రస్తుతం దక్షిణ కొరియాలో పర్యటిస్తున్నారు. అక్కడి వ్యాపారవేత్తలతో భేటీలు జరుపుతున్నారు. మరో మంత్రి టీజీ భరత్ కూడా కేబినెట్ భేటీకి దూరమయ్యారు. ఆయన అమెరికాలో పర్యటిస్తున్నారు. వీరితో పాటుగా మంత్రులు నిమ్మల రామానాయుడు, కొండపల్లి శ్రీనివాస్ కూడా మంత్రివర్గ సమావేశానికి దూరమయ్యారు. నిమ్మల రామానాయుడు వ్యక్తిగత కారణాలతో దూరమైనట్లు తెలిసింది. మరోవైపు కేంద్ర మంత్రి తిరుపతికి వస్తున్న నేపథ్యంలో ప్రోటోకాల్ విధుల కోసం మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కేబినెట్ భేటీలో పాల్గొనలేకపోయినట్లు సమాచారం.

# బిహార్ దొంగల నెక్స్ట్ లెవెల్ సాహసం..

### 25 వేల వోల్టుల కరెంట్ వైర్‌నే లేపేశారు..



ప్రపంచంలో ఎక్కడైనా దొంగలు బంగారం, వెండి, డబ్బులు.. మహా అయితే కార్లు, బైకులు దొంగతనం చేస్తారు. కానీ మన బిహార్ దొంగల రూటే సెపరేటు.. వారి టాలెంట్ ముందు హాలీవుడ్ 'మనీ హైస్ట్' దొంగలు కూడా మోకాళ్లునాల్సిందే. మొన్నటికి మొన్న ఏకంగా ఐరన్ బ్రిడ్జిలు, మొబైల్ టవర్లు, రైల్వే ట్రాక్‌లను పార్సిల్ చేసిన ఈ ఘనాపాటీలు.. తాజాగా తమ 'క్రియేటివిటీ'కి మరింత పదును పెట్టారు. చావుకు ఎదురెళ్లి మరీ.. ఏకంగా 25,000 వోల్టుల హైటెన్షన్ రైల్వే విద్యుత్ కేబుల్‌ను కట్ చేసి ఎత్తుకెళ్లారు. అవును మీరు చదివింది నిజమే.. ప్రాణాలు పోతాయనే భయం అస్సలు లేకుండా కరెంట్ వైర్లనే లేపేశారు.. ఆర్పీఎఫ్ పోస్టు ముందే స్కెచ్ పట్నా–గయా ప్రధాన రైల్వే మార్గంలో ఈ విచిత్రమైన ఘటన వెలుగుచూసింది. సాధారణంగా కరెంట్ వైర్ ముట్టుకుంటేనే షాక్ కొడుతుంది.. అలాంటిది 25 కేవీ ఓవర్ హెడ్ విద్యుత్ వైర్‌ను దొంగిలించడమంటే సామాన్యమైన విషయం కాదు. కానీ మన కిలాడీ దొంగలు సుమారు 100 మీటర్ల పొడవున్న ఈ భారీ కేబుల్‌ను చాలా పద్ధతిగా కత్తిరించి మాయం చేశారు. ఇక్కడ అసలైన ట్విస్ట్ ఏంటంటే.. ఈ ఘనకార్యం జరిగిన ప్రాంతం రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ పోస్టుకు అత్యంత సమీపంలోనే ఉందట.. "కంటికి రెప్పలా కాపాడాల్సిన" ఖాకీలు పక్కనే నిద్రిస్తున్నారో లేక వేరే పనుల్లో బిజీగా ఉన్నారో ఏమో కానీ.. దొంగలు మాత్రం తమ పనిని అత్యంత 'భద్రంగా' ముగించుకుని వెళ్లిపోయారు. బహుశా "ఇంత పెద్ద దొంగతనం మా ముందే ఎలా చేస్తారులే" అనే పోలీసుల నమ్మకాన్ని దొంగలు వమ్ము చేయలేదు. రైళ్ల బ్రేక్.. ప్రయాణికుల తిప్పలు ఈ కిలాడీల చేతివాటం వల్ల రైల్వే వ్యవస్థకు గట్టి షాకే తగిలింది. చోరీకి గురైన కేబుల్ రైళ్లకు విద్యుత్ సరఫరా చేయడంతో పాటు సిగ్నలింగ్, కమ్యూనికేషన్ వ్యవస్థలకు గుండెకాయ లాంటిది. అది కాస్తా మాయమవ్వడంతో సిగ్నలింగ్ వ్యవస్థ పూర్తిగా ఢమాల్ అంది. ఫలితంగా 3 గంటల పాటు రైళ్ల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. గత్యంతరం లేక అధికారులు ఒకే ట్రాక్‌పై సింగిల్ లైన్ పద్ధతిలో రైళ్లను నడపాల్సి వచ్చింది. కరెంట్ దొంగల పుణ్యమా అని వేలాది మంది ప్రయాణికులు రైల్వే స్టేషన్లలో గంటల తరబడి నరకం చూశారు. ప్రస్తుతం రైల్వే పోలీసులు, స్థానిక పోలీసులు కలిసి సీసీటీవీ ఫుటేజీలను జల్లెడ పడుతున్నారు. అయితే ఇంత హై-వోల్టేజ్ వైర్‌ను షాక్ కొట్టకుండా ఎలా కట్ చేశారనేది ఇప్పుడు పెద్ద మిస్టరీగా మారింది. దొంగతనం చేసిన మహానుభావులకు రైల్వే ఇంజనీరింగ్ లేదా విద్యుత్ శాఖపై పీహెచ్‌డీ స్థాయి అవగాహన ఉండి ఉంటుందని నిపుణులు జోకులు వేస్తున్నారు. బహుశా ముందే పక్కా ప్లాన్ వేసి.. పవర్ సప్లై ఎప్పుడు ఆగుతుందో తెలుసుకుని మరీ రంగంలోకి దిగి ఉంటారని అనుమానిస్తున్నారు. "బిహార్‌లో బ్రిడ్జిలు మాయమైనప్పుడే అనుకున్నాం.. వీళ్లు నెక్స్ట్ లెవెల్‌కి వెళ్తారని రేపు పొద్దున ఏకంగా నడుస్తున్న రైలు ఇంజిన్‌నే ఎత్తుకెళ్లినా ఆశ్చర్యపోనక్కర్లేదు" అంటూ సోషల్ మీడియాలో మీమ్స్ పేలుతున్నాయి. ప్రభుత్వ ఆస్తుల రక్షణపై భద్రతా సంస్థలు ఇప్పటికైనా దృష్టి పెట్టకపోతే.. త్వరలోనే రైల్వే స్టేషన్లను కూడా దొంగలు హోల్ సేల్‌గా అమ్మేసినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు.

# అంతరిక్షంలోకి వజ్రాన్ని పంపించనున్న భారతీయ కంపెనీ!




అంతరిక్షంలోకి వజ్రాన్ని పంపించేందుకు ఒక భారతీయ కంపెనీ సిద్ధమైంది. ల్యాబ్‌లో సిద్ధం చేసిన 'కాస్మిక్ బ్లూమ్' వజ్రాన్ని త్వరలో అంతరిక్షానికి పంపించనున్నామని భారతీయ జువెలరీ సంస్థ కాస్మోస్ డైమండ్స్ తాజాగా తెలిపింది. స్కైరూట్ ఎయిరోస్పేస్ సంస్థకు చెందిన విక్రమ్–1 మిషన్‌లో భాగంగా ఈ వజ్రం అంతరిక్షానికి వెళ్లనుంది. ల్యాబ్‌లో తయారు చేసిన ఒక వజ్రాన్ని అంతరిక్షంలోకి పంపించడం చరిత్రలో ఇదే తొలిసారని కాస్మోస్ డైమండ్స్ పేర్కొంది. అంతరిక్షంలోకి ఏ వస్తువును పంపించాలనే అంశంపై నెలల తరబడి చర్చించామని కాస్మోస్ డైమండ్స్ పేర్కొంది. భారత్‌కు ప్రతిబింబంగా ఏది నిలుస్తుందనే విషయంపై సుదీర్ఘంగా చర్చించామని తెలిపింది. అంతిమంగా కమలం ఆకారంలో ఉన్న వజ్రాన్ని పంపించాలని నిర్ణయించామని వెల్లడించింది. 'అంతరిక్షంలోకి వజ్రాన్ని పంపించడం మామూలు విషయం కాదు.. చరిత్ర సృష్టిస్తున్నట్టే. ప్రపంచానికి భారత్ తరఫున ఒక సందేశాన్ని పంపిస్తున్నట్టే' అని సంస్థ పేర్కొంది. వజ్రం డిజైన్ విషయంపై చాలా అధ్యయనం చేశామని కంపెనీ డిజైనర్లు తెలిపారు. అనేక పురాతన భారతీయ దేవాలయాలను పరిశీలించామని అన్నారు. విష్ణువు, శివుడు, బ్రహ్మ, బుద్ధుడితో పాటు కమలం చిత్రాలను దేవాలయ గోడలపై చెక్కిన విషయాన్ని పేర్కొన్నారు. కమలం స్వచ్ఛతకు, జ్ఞానానికి, సృష్టికి చిహ్నమని అన్నారు. కాబట్టి భారతీయతకు చిహ్నంగా ఉన్న కమలం ఆకారంలో వజ్రాన్ని డిజైన్ చేశామని చెప్పారు. అంతరిక్ష ప్రయోగానికి అనువుగా వజ్రాన్ని తయారు చేసేందుకు కంపెనీ పలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంది. వజ్రం నుంచి ఏ భాగం విడిపోకుండా పటిష్ఠంగా నిర్మించింది. ఇక జులై 12 – ఆగస్టు 24 మధ్య సమయం రాకెట్ ప్రయోగానికి అనుకూలమని స్కైరూట్ సంస్థ పేర్కొంది. అయితే, ప్రయోగ తేదీపై తుది నిర్ణయం ఇంకా తీసుకోవాల్సి ఉంది. ఈ ప్రయోగం విజయవంతమైతే శాటిలైట్ ప్రయోగాలకు రాకెట్‌ను అభివృద్ధి చేసిన తొలి భారతీయ ప్రైవేటు సంస్థగా స్కైరూట్ చరిత్రలో నిలిచిపోతుంది.


# డిసెంబర్‌లో స్వదేశానికి వెళతాను..

### బంగ్లాదేశ్ మాజీ ప్రధాని హసీనా



డిసెంబర్‌లో తాను స్వదేశానికి తిరిగెళ్లాలని అనుకుంటున్నట్టు బంగ్లాదేశ్ మాజీ ప్రధాని, ఆవామీ లీగ్ అధినేత్రి షేక్ హసీనా తాజాగా తెలిపారు. బంగ్లాదేశ్‌లో విద్యార్థుల తిరుగుబాటు అనంతరం షేక్ హసీనాతో పాటు పలువురు ఆవామీ లీగ్ నేతలు భారత్‌కు వచ్చిన విషయం తెలిసిందే. హింసాత్మక నిరసనల నేపథ్యంలో ఆమె దేశాన్ని వీడాల్సి వచ్చింది. ఈ నిరసనల్లో సంభవించిన మరణాలకు షేక్ హసీనా బాధ్యురాలని నూతన ప్రభుత్వం ఏర్పాటు చేసిన ట్రైబ్యునల్ తేల్చింది. ఆమెకు మరణ శిక్ష కూడా విధించింది. అప్పటి హోం మంత్రికి కూడా మరణ శిక్షను ఖరారు చేసింది. తాను మళ్లీ బంగ్లాదేశ్ వెళ్లాలనుకుంటున్నట్టు షేక్ హసీనా తాజాగా తెలిపారు. బహిష్కరణకు గురైన ఇతర ఆవామీ లీగ్ నేతలు కూడా స్వదేశానికి వెళతారని చెప్పారు. బంగ్లాదేశ్‌లో కోర్టు ముందు లొంగిపోతానని ఆమె చెప్పారు. అధికారులు తనను అరెస్టు చేయవచ్చని అన్నారు. తనను చంపే అవకాశం కూడా ఉందని చెప్పారు. అయినా వెళ్లక తప్పదని అన్నారు. ప్రస్తుతం ఆవామీ లీగ్‌పై బంగ్లాదేశ్‌లో నిషేధం ఉంది. స్వదేశానికి వెళ్లాక నిషేధాన్ని ఎత్తేయాలని డిమాండ్ చేయనున్నానని కూడా షేక్ హసీనా చెప్పారు. బంగ్లాదేశ్ ప్రభుత్వం తమ పార్టీ కార్యకర్తలపై తీవ్ర ఒత్తిడి తీసుకొస్తున్నోందని ఆరోపించారు. అక్కడ మళ్లీ ప్రజాస్వామ్య ప్రక్రియలను పునరుద్ధరించడమే తన ప్రధాన లక్ష్యమని చెప్పారు. అయితే, తిరిగెళ్లే విషయమై అక్కడి అధికారులతో ఇంకా ఎలాంటి సంప్రదింపులు మొదలు కాలేదని తెలిపారు.

# 50 % అయినా దాటుతుందా...




రాష్ట్రంలో సాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ–సర్– 50 శాతం కూడా దాటకపోవడం.. అన్ని పార్టీల్లోనూ గుబులు రేపుతోంది. ఈ నెల 14 నాటికి అంటే.. మరో ఐదు రోజుల్లోనే ఈ ప్రక్రియకు బ్రేక్ పడ నుంది. కానీ.. ప్రస్తుతం 45 శాతానికి మించి రమారమి ఎక్కడా పుంజుకోలేదు. ముఖ్యంగా టీడీపీ, వైసీపీకి బలం ఉన్న చోట కూడా ఓటింగ్ శాతం దీనిని నిరూపించుకునేందుకు ప్రజలు ముందుకు వచ్చినా.. సంబంధిత డేటా లేకపోవడంతో సర్ ప్రక్రియ మందగించింది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలు, గిరిజన ప్రాంతాల్లో అయితే.. 32 శాతం కూడా.. సర్ ప్రక్రియ పూర్తికాలేదని జాబితాలే చెబుతున్నాయి. ఇక, నగరాల్లోనూ ఇదే పరిస్థితి ఉన్నా.. ఒకింత మెరుగ్గానే ఉందని అధికారులు చెబుతున్నారు. అయినప్పటికీ.. నగరాల్లోనూ 50 శాతానికి ఇప్పటి వరకు చేరలేదు. 100 శాతం ఫారాలు ఇచ్చామని ఎన్నికల సంఘం చెబుతోంది. ఇది ఎంత వరకు సక్సెస్ అయినా.. ఓటర్ల నుంచి తిరిగి ఈ ఫారాలు వివరాలతో సహా అధికారులకు చేరాలి. కానీ, ఇక్కడే వెనుకబడుతున్నారు. ఈ విధంగానే వచ్చే నాలుగు రోజులు కూడా ఉంటే.. అది రాష్ట్రంలో ఓటు బ్యాంకును తీవ్రస్థాయిలో ప్రభా వితం చేస్తుందని అంటున్నారు. ఈ నేపథ్యంలో ప్రజలను ముందుకు కదిలేలా.. వారికి సంబంధించిన వివరాలు అందేలా చూడాల్సిన బాధ్యత పార్టీలపైనే ఉంటుంది. కానీ, ఈ దిశగా పార్టీలు చేస్తున్న ప్రయత్నం కూడా నామమాత్రంగానే ఉందని తెలుస్తోంది. క్షేత్రస్థాయిలో ప్రజలకు సరైన సమాచారం లేదన్నదివాస్తవం. దీనిని అధిగమిస్తేనే పూర్తిస్థాయిలో ఎన్యుమరేషన్ పూర్తవుతుంది. ఏం చేయాలి.. ? పార్టీలకు అతీతంగా ప్రజలను కలుసుకుని వారి నుంచి ఫారాలను తీసుకోవాలి. వారికి సమాచారం అందించాలి. అదే సమయంలో 2002 నాటి ఎన్నికల జాబితాలో పేర్లు.. ఉంటే సరే, లేకపోతే ఏం చేయాలన్న విషయంపైనా అవగాహన కల్పించాలి. ఈ పనిని ఎంత త్వరగా చేస్తే.. అంత మేరకు ఓటు బ్యాంకు పెరుగుతుంది. లేక పోతే.. అది అన్నిపార్టీలకూ ఇబ్బందేనన్నది వాస్తవం.

# నాలుగు దశాబ్దాల తర్వాత సరికొత్త చరిత్ర..



న్యూజిలాండ్: భారత విదేశాంగ విధానంలో మరో కీలక అధ్యాయం మొదలైంది. ఆస్ట్రేలియాలో అత్యంత విజయవంతమైన పర్యటనను ముగించుకున్న భారత ప్రధాని నరేంద్ర మోదీ.. శుక్రవారం న్యూజిలాండ్‌లోని ఆక్లాండ్ నగరానికి చేరుకున్నారు. గత నాలుగు దశాబ్దాలలో ఒక భారత ప్రధాని న్యూజిలాండ్‌లో పర్యటించడం ఇదే తొలిసారి కావడం విశేషం. న్యూజిలాండ్ ప్రధానమంత్రి క్రిస్టోఫర్ లక్సన్ ఆహ్వానం మేరకు ప్రధాని మోదీ ఈ పర్యటనకు విచ్చేశారు. విమానాశ్రయానికి చేరుకున్న మోదీకి పీఎం లక్సన్ ఆత్మీయంగా కౌగిలించుకుని సాదర స్వాగతం పలికారు. ఈ పర్యటనలో భాగంగా ఇరు దేశాల ప్రధానులు ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు. గత రెండేళ్లుగా (తరువాయి 2వ పేజీలో)

# చెక్ బౌన్స్ కేసులో బాలీవుడ్ నటుడికి మూడు నెలల జైలు శిక్ష..




న్యూఢిల్లీ: బాలీవుడ్ నటుడు రాజ్‌పాల్ యాదవ్‌కు చెక్ బౌన్స్ కేసులో ఢిల్లీ హైకోర్టు మూడు నెలల జైలు శిక్ష విధించింది. ట్రయల్ కోర్టు గతంలో విధించిన ఆరు నెలల జైలు శిక్షను హైకోర్టు మూడు నెలలకు తగ్గించింది. రాజ్‌పాల్ దాఖలు చేసిన పిటిషన్లను జస్టిస్ స్వర్ణ కాంత శర్మ శుక్రవారం కొట్టివేస్తూ తీర్పు వెలువరించారు. అయితే, హైకోర్టు తన తీర్పు అమలుపై రెండు నెలల పాటు స్టే విధించింది. ఈ గడువులోపు ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించేందుకు రాజ్‌పాల్ యాదవ్‌కు అవకాశం కల్పించింది. హైకోర్టు తీర్పుపై ఆయన ఇప్పటివరకు బహిరంగంగా స్పందించలేదు. సుప్రీంకోర్టును ఆశ్రయిస్తారా, లేదా? అన్న దానిపై ఇంకా స్పష్టత రాలేదు. విచారణ సందర్భంగా ప్రొబేషన్ ఆఫ్ అఫెండర్స్ చట్టం కింద శిక్ష నుంచి మినహాయింపు ఇవ్వాలన్న రాజ్‌పాల్ యాదవ్ విజ్ఞప్తిని హైకోర్టు తిరస్కరించింది. కేసు విచారణ సమయంలో ఆయన ప్రవర్తన, కోర్టుకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోకపోవడం వంటి అంశాల దృష్ట్యా ఆ చట్టం కింద ఉపశమనం (తరువాయి 2వ పేజీలో)

# నేతన్నలను స్వాగతించి గౌరవిద్దాం!

డిప్యూటీ సి.ఎం. పవన్ కళ్యాణ్ యువత, ఉద్యోగులు చేనేత వస్త్రాలను ధరించాలని సూచించారు. నిజంగా ఈ సూచన చాలా బావుంది. నేత కార్మికులకు ఎంతో ఆనందం కలిగించే విషయమిది.జౌలు చేనేత కార్మికులకు తగిన ప్రోత్సాహం లేక నేసిన బట్టకు గిట్టుబాటు ధరలు లేక మగ్గాలు మూగబోయాయి. ప్రభుత్వం ఈ నేత వస్త్రాలపై పన్ను రద్దు చేయాలి. చేనేత కార్మికులు నేసిన వస్త్రాలను ప్రభుత్వమే కొనుగోలు చేసి ప్రభుత్వ వస్త్రాలయాల పేరుతో దుకాణాలను తెరవాలి.నిజానికి మన జాతిపిత మహాత్మాగాంధి టెర్లిన్, సిల్కు దుస్తులను ధరించవద్దని నూలుతో నేసిన ఖద్దరు దుస్తులనే ధరించాలని అనడమే కాకుండా తనే స్వయంగా ఖద్దరు పంచెలు ధరించి చూపారు.నూలు కూడా తను వడికేవారు.నిజానికి ఈ నూలు కాటన్ వస్త్రాలలో వున్న కంపర్ట్, సేఫ్టీ సిల్కు దుస్తులలో వుండదనే చెప్పాలి.కాటన్‌దుస్తులు శరీరానికి చల్లదనాన్ని ఇస్తే, ఈ సిల్కు దస్తులు శరీరానికి హాని కలిగిస్తాయి.కాటన్ దుస్తులు ధరించడం చిన్నతనంగా చాలా మంది భావిస్తారు.సిల్కు దుస్తులు శరీరానికి అందాన్ని ఇస్తాయోమో కానీ శరీరానికి పొక్కులు,రాడిస్‌లు వచ్చే అవకాశాలు వున్నాయి. వేరే కారణాల వల్ల వేడి చేయడం వలన అలా శరీరంపై దద్దుర్లు అవి వచ్చాయని అనుకుంటామే తప్ప మనం ధరించే ఈ సిల్కు దుస్తుల వలన అని అనుకోము. విదేశీ వస్త్రాలపై మోజులో మన వస్త్రాలంకరణలో కూడా చాలా మార్పులు వచ్చాయి.ప్రభుత్వ స్కూల్స్‌లోను, కాలేజీలోను కాటన్ దుస్తులనే విద్యార్థులు ధరించాలి అనే నియమం పెట్టాలి. స్వదేశీ వస్త్ర వ్యాపారులను ప్రోత్సహించాలి.చేనేత వస్త్రకార్మికులకు రుణాలను ఇస్తూ రాయితీలు కల్పించాలి.మన జాతీయ పతాకాలను కూడా సిల్కు దారాలతోనే తయారు చేస్తున్నారు. అలా కాకుండా మన జాతీయ పతాకాన్నింటినీ ఖద్దరు తోనే తయారు చేయాలనే నిబంధనను పెట్టాలి.ఉల్లంఘించిన వారిని దండించాలి. ఈ ఆగస్టు 15న మనమందరం జెండా వందనం చేసి చేతులు దులిపేసుకోకుండా ఆరోగ్యకరమైన కాటన్ దుస్తులను,సాంప్రదాయ దుస్తులను ధరిస్తామని శపథం చేసి ఆ శపథం నిలుపుకునేలా ప్రయత్నం చేస్తే బావుంటుంది. మార్పు అనేది ఒక్కసారే రాదు.మన నిర్ణయాల వల్లే మార్పు అనేది సాధ్యపడుతుంది. ఇటు వంటి మార్పే సమాజాభివృద్ధికి దోహదపడుతుంది. మొదట్లో కష్టంగా వున్న రాను రాను అలవాటు అయిపోతుంది. కాటన్ దుస్తులు, కుండలో నీరు, పైరు గాలి ఎప్పుడూ మేలే చేస్తాయి. మన ప్రధాని మోదీ, కేంద్ర మంత్ర పురందేశ్వరి త్రివర్ణ పతాకాన్ని ఇళ్ళపై ఎగురవేయాలి అంటూ ప్రచారం మాని ఖద్దరు పతాకాన్ని ఎగురువేయాలని సూచిస్తే బావుంటుంది. విద్యార్థినీ విద్యార్థులలో దేశభక్తి పెంపొందించే విధంగా పాఠశాలలో వందేమాతరం, జాతీయ గీతాలను ఆలపింపచేయాలి. తప్పనిసరిగా ఆలపించేలా చేయాల్సిన బాధ్యతను ఆయా పాఠశాలలకు అప్పగించాలి. మరుగుదొడ్ల ను ఫోటోలు తీసే బాధ్యత గత ప్రభుత్వం ఉపాధ్యాయులకు అప్పగించింది. ఆ పనిని శానిటరీ వర్కర్స్‌కు అప్పగించాలి. ఉపాధ్యాయులకు మన జాతీయ గీతాన్ని పిల్లలకు నేర్పించే పనిని అప్పగించాలి. స్కూలులోక్లాసులు ప్రారంభించే ముందు వందేమాతర గీతాన్ని, క్లాసు లు అన్ని పోయినాక జనగణమణ గీతాన్ని ఆలపించేలా చర్యలు తీసుకోవాలి.



- గొర్రెల సత్యవతి,

సెల్ : 9492387819

## చెక్ బౌన్స్ కేసులో బాలీవుడ్ నటుడికి మూడు నెలల జైలు శిక్ష..

(1వ పేజీ తరువాయి) ఇచ్చేందుకు నిరాకరించింది. విచారణ సందర్భంగా రాజ్‌పాల్ పలుమార్లు బకాయి మొత్తాన్ని చెల్లిస్తానని కోర్టుకు హామీ ఇచ్చినప్పటికీ, అందుకు అనుగుణంగా వ్యవహరించలేదని హైకోర్టు పేర్కొంది. కోర్టు ఎన్నో అవకాశాలు ఇచ్చినా ఆయన తన హామీలను అమలు చేయలేదని వ్యాఖ్యానించింది. ఈ ఏడాది ఏప్రిల్‌లో జరిగిన విచారణలో రాజ్‌పాల్ యాదవ్ తరచూ తన వైఖరిని మార్చడంపై జస్టిస్ స్వర్ణ కాంత శర్మ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. 'న్యాయమూర్తి మీ పట్ల మంచిగా వ్యవహరిస్తున్నారని ఆయన బలహీనుడని అనుకోవద్దు' అని వ్యాఖ్యానించారు. రాజ్‌పాల్ ఇప్పటికే జైలు శిక్ష అనుభవించినందున ఇక బకాయిలు చెల్లించాల్సిన అవసరం లేదని ఆయన తరపు న్యాయవాది కోర్టులో వాదించారు. అయితే, రాజ్‌పాల్ మాత్రం తాను బకాయిలు చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నానని కోర్టుకు తెలిపారు. దీనిపై స్పందించిన న్యాయమూర్తి 'మీరు చెల్లిస్తానంటున్నారు.. మీ న్యాయవాది మాత్రం చెల్లించాల్సిన అవసరం లేదంటున్నారు. చెల్లించాలనుకుంటే ఈ విచారణ ఎందుకు?' అని ప్రశ్నించారు. మిగిలిన రూ.6 కోట్ల బకాయిలు చెల్లించేందుకు మరో 30 రోజుల గడువు ఇవ్వాలని రాజ్‌పాల్ కోరినా కోర్టు నిరాకరించింది. ఇక గడువు ఇవ్వలేమంటూ స్పష్టం చేసింది. దీనిపై రాజ్‌పాల్ తనకు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదురయ్యాయని, ఐదు ఫ్లాట్లు కూడా అమ్ముకోవాల్సి వచ్చిందన్నారు. అవసరమైతే మరో ఐదుసార్లు జైలుకు పంపండంటూ న్యాయస్థానం ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు.

రాజ్‌పాల్ యాదవ్ 2010లో తన దర్శకత్వంలో తెరకెక్కిన 'ఆటా పటా లాపటా' చిత్రం కోసం ఢిల్లీకి చెందిన మురళీ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ నుంచి రూ.5 కోట్ల రుణం తీసుకున్నారు. అయితే 2012లో విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఆశించిన విజయాన్ని సాధించకపోవడంతో రాజ్‌పాల్‌కు తీవ్ర ఆర్థిక నష్టాలు ఎదురయ్యాయి. దీంతో తీసుకున్న బకాయి చెల్లింపులో జాప్యం ఏర్పడింది. ఆయన ఇచ్చిన చెక్కు కూడా బౌన్స్ కావడంతో ఆ సంస్థ పోలీసులను ఆశ్రయించగా కేసు నమోదు అయ్యింది. 2018లో మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు రాజ్‌పాల్ యాదవ్‌ను దోషిగా తేల్చి ఆరు నెలల జైలు శిక్ష విధించింది. 2019లో అప్పిలేట్ కోర్టు కూడా ఆ తీర్పును సమర్థించింది. వడ్డీతో కలిపి బకాయి మొత్తం కాలక్రమేణా దాదాపు రూ.9 కోట్లకు చేరినట్లు కోర్టు రికార్డులు పేర్కొన్నాయి. అనంతరం కొంత మొత్తాన్ని డిపాజిట్ చేయడంతో రాజ్‌పాల్‌కు మధ్యంతర బెయిల్ లభించింది. తాజా తీర్పులో హైకోర్టు నేర నిర్ధారణను యథాతథంగా కొనసాగిస్తూ జైలు శిక్షను మాత్రమే ఆరు నెలల నుంచి మూడు నెలలకు తగ్గించింది. అదే సమయంలో తీర్పు అమలును రెండు నెలల పాటు నిలిపివేసి, ఉన్నత న్యాయస్థానంలో అప్పీల్ దాఖలు చేసుకునేందుకు అవకాశం కల్పించింది.

## నాలుగు దశాబ్దాల తర్వాత సరికొత్త చరిత్ర..

(1వ పేజీ తరువాయి) భారత్-న్యూజిలాండ్ మధ్య వాణిజ్యం, రక్షణ రంగాలలో అద్భుతమైన ప్రగతి కనిపిస్తోంది. ముఖ్యంగా ఈ ఏడాది ఏప్రిల్‌లో కుదిరిన 'సమగ్ర స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం' తర్వాత ఇరు దేశాల మధ్య సంబంధాలు మరింత బలోపేతం అయ్యాయి. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీ పర్యటన ద్వైపాక్షిక సంబంధాలకు మరింత ఊపునిస్తుందని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది.

## తూర్పుగోదావరి జిల్లా అడిషనల్ ఎస్పీ (అడ్మిన్)గా నియమితులైన శ్రీ పాటిల్ దేవరాజ్ మనీష్



గోకవరం జులై 10 జిఎస్బి వార్త : తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ శ్రీ డి. నరసింహ కిషోర్, ఐపీఎస్., గా జిల్లా పోలీస్ కార్యాలయం నందు నూతన అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) గా నియమితులైన శ్రీ పాటిల్ దేవరాజ్ మనీష్, ఐపీఎస్.,గారు మర్యాదపూర్వకంగా కలిసి మొక్క ను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు నూతన అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) గారికి శుభాకాంక్షలు తెలియజేసినారు.

## ఆర్టీసీని ప్రైవేటీకరించడం లేదని స్పష్టం చేసిన రవాణా శాఖ స్పెషల్ సీఎస్ కృష్ణబాబు.

గోకవరం జూలై 10 (జి ఎస్ బివార్త): పీఎం ఈ-బస్ సేవ పథకం కింద 11 నగరాల్లో 750 ప్రైవేట్ ఈ-బస్సులు మాత్రమే ప్రవేశపెడుతున్నామని వెల్లడి. కేంద్ర ప్రభుత్వ విధానంలో భాగంగానే ఈ-బస్సుల నిర్వహణ చేపడుతున్నామని వివరణ. ఆర్టీసీ బలోపేతానికి రూ.1,774 కోట్ల ప్రోత్సాహకాలు అందిస్తున్నామని స్పెషల్ సీఎస్ కృష్ణబాబు స్పష్టం. చేశారు




## రామాలయం ధ్వజస్తంభ ఏర్పాటుకు కంబాల శ్రీనివాసరావు రూ. లక్ష విరాళం



గోకవరం జూలై 10 జి ఎస్ బి వార్త : ఏలూరు జిల్లా, పోలవరం గ్రామంలోని జ్ఞాన దుర్గా గణపతి రామాలయం ధ్వజస్తంభ ఏర్పాటుకు విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-1 కంబాల శ్రీనివాసరావు గోకవరం తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయం వద్ద కమిటీ సభ్యులకు 1,00,000 రూపాయలు విరాళం అందించారు.. పోలవరం గ్రామానికి చెందిన మహిళా భక్తులు రామాలయం వద్ద ధ్వజస్తంభాన్ని ఏర్పాటు చేస్తున్నామని, అందుకు ఆర్థిక సహకారం అందించాలని కంబాల శ్రీనివాసరావు వద్దకు వచ్చి కోరారు. స్పందించిన ఆయన ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయంగా రూ. లక్ష విరాళాన్ని ప్రకటించి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా మహిళా భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు కంబాల శ్రీనివాసరావుకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రాజెక్ట్ కాఫీ ఆధ్వర్యంలో 1,000 వేప మొక్కల నాటడం 10 మిలియన్ వృక్షాల లక్ష్యానికి మరో ముందడుగు..



కోరుకొండ జూలై 10 (జి.ఎస్.బి వార్త) : కోరుకొండ మండలం, కోటి గ్రామం, రాజమండ్రి పరిసర ప్రాంతం: ప్రాజెక్ట్ కాఫీ: క్రియేటివ్ ఆక్సిజన్ ఫర్ ఫ్యూచర్ ఎన్విరాన్మెంట్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ, హరితాభివృద్ధి మరియు పర్యావరణ అవగాహనను పెంపొందించేందుకు కొరుకొండ మండలం, కోటి గ్రామంలో 1,000 వేప మొక్కల నాటే కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ప్రాజెక్ట్ కాపీ ప్రధాన లక్ష్యం 10 మిలియన్ (1 కోటి) వృక్షాలను నాటి, వాటిని సంరక్షించడం ద్వారా పచ్చని, కాలుష్య రహిత మరియు స్థిరమైన భవిష్యత్తును నిర్మించడం. ఈ కార్యక్రమం కేవలం మొక్కలు నాటడానికే పరిమితం కాకుండా, ప్రతి మొక్కను జీవించి ఎదిగే వృక్షంగా తీర్చిదిద్దే బాధ్యతను సమాజంతో కలిసి నిర్వహించడం దీని ప్రత్యేకత. ఈ ప్రాజెక్ట్ ద్వారా పాఠశాలలు, కళాశాలలు, గ్రామాలు, పట్టణాలు, పరిశ్రమలు మరియు స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో పర్యావరణ విద్య, జీవ వైవిధ్య పరిరక్షణ, వాతావరణ మార్పులపై అవగాహన, నీటి సంరక్షణ మరియు హరిత జీవన విధానాన్ని ప్రజల్లో విస్తృతంగా ప్రోత్సహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో నాటిన వేప మొక్కల సంరక్షణకు అవసరమైన చర్యలు కూడా చేపట్టబడ్డాయి. ప్రతి మొక్క ఆరోగ్యంగా ఎదిగేలా నీటి సరఫరా, పరిరక్షణ మరియు నిరంతర పర్యవేక్షణకు స్థానిక బృందం బాధ్యతలు స్వీకరించింది. ఈ హరిత కార్యక్రమానికి ఎ. కనకరాజు సహకారం మరియు నిర్వహణ విశేషంగా నిలిచాయి. వారి సమన్వయంతో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, యువత, విద్యార్థులు, స్వచ్ఛంద సేవకులు మరియు పర్యావరణ ప్రేమికులు ఉత్సాహంగా పాల్గొని హరిత భవిష్యత్తు కోసం తమ వంతు బాధ్యతను చాటిచెప్పారు. ఆక్సిజన్ ఫర్ ఫ్యూచర్ ఎన్విరాన్మెంటల్ ఎడ్యుకేషన్ మా లక్ష్యం: 10 మిలియన్ వృక్షాలు -- హరిత భవిష్యత్తు కోసం ఒక సామూహిక ఉద్యమం.ఈ రోజు నాటిన ప్రతి మొక్క... రేపటి తరాలకు జీవవాయువు.

## విద్యార్థులు ప్రతిభ తో దూసుకెళ్ళాలి...!

### మెగా జాబ్ మేళా లో ఎమ్మెల్యే, జేసి, ఎమ్మెల్సీ లు





పెద్దాపురం, జూలై 10, జి ఎస్ బి వార్త : పొందిన ఉద్యోగ అవకాశలను సద్వినియోగం చేసుకుని దానిలో విద్యార్థులు, యువత ప్రతిభను కనపరచి మరింత అభివృద్ధి పదంలో ముందుకు దూసుకు పోవాలని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్ప, జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్ లు అన్నారు. పెద్దాపురం మహారాణి కళాశాలలో శుక్రవారం నిరుద్యోగ యువతకు ఉపాధి లక్ష్యంతో పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప సహకారంతో వికాస సంస్థ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన జాబ్ మేళాలో జిల్లా నలుమూలల నుంచి భారీగా విద్యార్థులు, నిరుద్యోగ యువత విచ్చేసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తొలత ఎమ్మెల్యే, జేసి, ఎమ్మెల్సీ లు జ్యోతి ప్రజ్వలన చేసి ఇంటర్వ్యూ లను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు విధ్యార్థులనుద్దేశించి మాట్లాడారు. యువత తమ ప్రతిభను చాటుకుని ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు నిమ్మకాయల రంగనాగ్ మాట్లాడుతూ పెద్ద సంఖ్యలో నిరుద్యోగ యువతకోసం కంపెనీలను తీసుకువచ్చి ఆ కంపెనీల హెచ్ ఆర్లచే ఇంటర్వ్యూలో పాల్గొని ఉద్యోగాలు సాధించిన వారికి ఇక్కడే జాబ్ ఆఫర్ లెటర్ ఇస్తారని చెప్పారు. కాగా ఈ జాబ్ మేళా లో సుమారు 20 ప్రముఖ కంపెనీకి సంభందించిన హెచ్ ఆర్ లు పాల్గొని యువతకు ఇంటర్వ్యూ లు నిర్వహించారు. ఈ జాబ్ మేళా లో వికాశ పిడి లచ్చారావు, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అందుగుల మాణికుమారి, తెదేపా నాయకులు రాజా సూరిబాబు రాజు, బడుగు శ్రీకాంత్, అడబాల కుమారస్వామి, కంటే జగదీశ్ మోహన్, యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్, నూనే రామారావు, బొందల రామలక్ష్మీ శ్రీనివాస్, పారిశ్రామిక వేత్తలు మట్టే శ్రీనివాసరావు, మట్టే ఆదిత్య కృష్ణ, ఆదిలక్ష్మి ఇండస్ట్రీస్ ప్రతినిధి వల్లూరి సూరి ప్రకాష్ రావు బియోజకవర్గ పరిధిలోని కూటమి నాయకులు పాల్గొన్నారు.

## సంస్థాగత నిర్మాణం పటిష్టతకు జనసేన కార్యాలయం...

### కార్యాలయం ప్రారంభోత్సవంలో డీసీసీబీ చైర్మన్



పెద్దాపురం, జూలై 10, జి ఎస్ బి వార్త : జనసేన పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత పటిష్ఠం చేయడం, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే రాజకీయ వేదికను ఏర్పాటు చేయడం, కార్యకర్తలకు శాశ్వత కేంద్రాన్ని కల్పించడం అనే లక్ష్యాలతో పెద్దాపురం పట్టణంలో నూతన జనసేన పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేసినట్టు కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) అన్నారు. పెద్దాపురం పట్టణంలో జనసేన నియోజకవర్గ పార్టీ కార్యాలయాన్ని శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ నాయకులు, వీర మహిళలు, యువజన నాయకులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం తుమ్మల రామస్వామి (బాబు) మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ రాజకీయాలను పదవుల కోసం కాకుండా ప్రజాసేవ కోసం ప్రారంభించారన్నారు. రాజకీయాల్లో నైతిక విలువలు, పారదర్శకత, జవాబుదారీతనం, సేవాభావం అనే నాలుగు సూత్రాలతో పవన్ కళ్యాణ్ గారు ముందుకు సాగుతున్నారన్నారు. "జనసేన పార్టీ కార్యాలయం అంటే కేవలం పార్టీ సమావేశాలు జరిగే స్థలం కాదని, ప్రజలు తమ సమస్యలతో వచ్చి పరిష్కారం పొందే ప్రజా వేదిక అని అన్నారు. ప్రతి కార్యకర్తకు ఇది సొంత ఇల్లుగానూ, ప్రజల కన్నీరు తుడిచే సేవా కేంద్రం" ఇది పనిచేస్తుందని ఆయన అన్నారు. అధినేత పవన్ కళ్యాణ్ ఎప్పటికప్పుడు కార్యకర్తలకు ఇచ్చే సందేశం "ప్రజల కోసం నిలబడండి... నిజాయితీని విడవద్దు... సేవనే రాజకీయాల పరమార్థంగా భావించండి" అనే దానిని ప్రతి జనసైనికుడు జీవితంలో ఆచరించాలని ఆయన కోరారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమం, పారదర్శక పాలన దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని, ఆ ప్రయాణంలో జనసేన పార్టీ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం, వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేయడం ప్రతి జనసేన నాయకుడు, కార్యకర్త బాధ్యత అన్నారు. ప్రజలు ఎలాంటి సమస్యతో వచ్చినా ఈ కార్యాలయం వారికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లి పరిష్కారం అయ్యే వరకు జనసేన పార్టీ అండగా నిలుస్తుందని తుమ్మల బాబు హామీ ఇచ్చారు. ప్రజా ప్రయోజనాల విషయంలో జనసేన పార్టీ ఎప్పుడూ రాజీపడదని స్పష్టం చేశారు. అలాగే కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీకి బలం నాయకులు కాదు, అంకితభావంతో పనిచేసే కార్యకర్తలేనని అన్నారు. ప్రతి కార్యకర్త ప్రజల మధ్య ఉండాలని, వారి సమస్యలను తెలుసుకుని వెంటనే స్పందించాలని సూచించారు. పార్టీ క్రమశిక్షణను పాటిస్తూ అధినేత పవన్ కళ్యాణ్ గారి ఆశయాలను ఇంటింటికీ తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురిని పార్టీలో ఆహ్వానించి చేర్చుకున్నారు. తొలుత పార్టీ జెండాను ఆవిష్కరించి కార్యాలయ ప్రారంభోత్సవం చేపట్టారు. ఈ కార్యక్రమం లో పార్టీ నాయకులు పోలమరశెట్టి సత్తిబాబు, పిట్టా జానకి రామారావు, పెంకే వెంకటలక్ష్మి, సరోజ వాసు, మంచెం సాయిబాబు, జిల్లా, నియోజకవర్గ, మండల, పట్టణ, గ్రామ స్థాయి జనసేన పార్టీ నాయకులు, వీర మహిళలు, యువజన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# "సర్" సర్వే పై శ్రీకాంత్ వినూత్న ప్రచారం...

సామర్లకోట, జూలై 10, జి ఎస్ బి వార్త : ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ "సర్" కార్యక్రమాన్ని ప్రతి అర్హత కలిగిన పౌరుడు సద్వినియోగం చేసుకోవాలని గౌడ్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్, పట్టణ తెదేపా అధ్యక్షులు బడుగు శ్రీకాంత్ వినూత్న రీతిలో ప్రచారం చేపట్టారు. గురువారం సామర్లకోట పట్టణంలోని పలు వార్డుల్లో బీఎల్వోలతో కలిసి ఇంటింటా మైక్ ద్వారా శ్రీకాంత్ ప్రచారం నిర్వహించారు. ఓటరు నమోదు, వివరాల సవరణ, చిరునామా మార్పు, ఫోటో మార్పు, పేర్ల చేర్పు, తొలగింపు వంటి అంశాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించారు. ఓటరు జాబితాలో తమ వివరాలను తప్పనిసరిగా పరిశీలించి, ఏవైనా పొరపాట్లు ఉంటే వెంటనే సవరించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైన హక్కుఅని, అర్హత కలిగిన ప్రతి పౌరుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు కావాలని తెలిపారు. ఎన్నికల సంఘం కల్పించిన ఈ ప్రత్యేక అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని గడువులోగా దరఖాస్తులు సమర్పించాలని అని కోరారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఇప్పటికే ఓటరు జాబితాలో ఉన్నవారు తమ పేరు, వయస్సు, చిరునామా, ఫోటో తదితర వివరాలు సరిగా ఉన్నాయో లేదో పరిశీలించు కోవాలన్నారు. ఇంటింటా ప్రచారంలో పాల్గొన్న బీఎల్వోలు ఓటరు నమోదు ప్రక్రియ, అవసరమైన ధ్రువపత్రాలు, దరఖాస్తు విధానం, గడువులు తదితర అంశాలను ప్రజలకు వివరించారు. ప్రజల సందేహాలను నివృత్తి చేస్తూ, ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.



## వేతనాలు పెంచాలని అంగన్వాడీల కలెక్టరేట్ ముట్టడి

**కూటమి హామీ అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్**

**నవచేతన యాప్ రద్దుచేసి, పని ఒత్తిడి తగ్గించాలని నినాదాలు**






కాకినాడ సిటీ జూలై 10 జి ఎస్ బి వార్త : అంగన్వాడీల జాతీయ కోర్కెల దినోత్సవం సందర్భంగా ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం ఆధ్వర్యంలో కాకినాడ కలెక్టరేట్ ముట్టడి నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీలకు కనీస వేతనం 26 వేలు చెల్లించాలని, కూటమి ప్రభుత్వ హామీ మేరకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అంగన్వాడీలకు అమలు చేయాలని, హెల్త్ డిపార్ట్మెంట్ నవచేతన యాప్ పని అంగన్వాడీల చేత చేయించడాన్నీ మానుకోవాలని, అంగన్వాడీలకు పీఎఫ్, ఈఎస్ఐ, పెన్షన్ ఇవ్వాలని ధర్నాకు హాజరైన ఐసిడిఎస్ పిడి చెరుకూరి లక్ష్మీగారికి వినతిపత్రం అందించారు. వర్షంలో కూడా ధర్నా అనంతరం పిఠాపురం రాజాగారి సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దడాల పద్మ, ఏరుబండి చంద్రావతి, సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్సులు దువ్వ శేషాబాబ్జి, చెక్కల రాజ్ కుమార్ మాట్లాడుతూ అంగన్వాడీలకు వేతనాలు పెంచుతామని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చెప్పి 11 ఏళ్ళు గడుస్తున్నా ఒక్క రూపాయి పెంచలేదని, రాష్ట్రంలో వేతనం పెంచి 7 సంవత్సరాలు గడుస్తుందని, ఈ కాలంలో నిత్యవసర సరుకులు ధరలు, ఇంటి అద్దెలు, గ్యాస్, కరెంట్ బిల్లులు వందల రెట్లు పెంచారని విమర్శించారు. ఇచ్చే ఏడువేల జీవితంలో సెంటరు అద్దెల నిర్వహణకై పెట్టుబడులు పెట్టిడానికే సరిపోతుందన్నారు. రాజకీయ వత్తిళ్లతో తొలగించిన పెద్దాపురం వర్కర్ ఉద్యోగాన్ని తిరిగి ఇవ్వాలని రాష్ట్ర హైకోర్టు ఆదేశంపై జిల్లా శిశుసంక్షేమ అధికారులు నిర్లక్ష్యం వహించడాన్ని తప్పు పట్టారు. పోరాడి సాధించుకున్న గ్రాడ్యుటి అమలును జిల్లా అధికారులు నిబంధనల పేరుతో, అపాయింట్మెంట్ ఆర్డర్లు లేవనే సాకుతో కార్మికులకు అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. వంట కోసం ఇచ్చిన ఇండక్షన్ స్టవ్ వల్ల వచ్చే కరెంటుబిల్లు రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలన్నారు. జగ్గంపేట, తాళ్ళరేవు ప్రాంతాలలో ఆయా పోస్టులు ఏళ్ల తరబడి భర్తీ చేయకపోవడంతో పని భారం మొత్తం టీచర్లపై పడుతుందన్నారు. తక్షణం ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, ప్రమోషన్లకు 5 ఏళ్ల సర్వీస్ నిబంధనను తొలగించి స్థానిక ఆయాలతో భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. గుడ్లు సకాలంలో అందేలా ఏర్పాట్లు చేయాలని, ఎఫ్ఆర్ఎస్ పేరుతో గర్భిణీ స్త్రీలను, బాలింతలను ఇబ్బందులకు గురిచేయవద్దని కోరారు. పిడి స్థానిక సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు. అనంతరం సిఐటియు జిల్లా కోశాధికారి మలకా రమణ వందనం సమర్పణ చేసి కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యులు మేడిశెట్టి వెంకటరమణ, టి.రాజా, షేక్ పద్మ, నక్కేళ్ళ శ్రీను, దారపురెడ్డి క్రాంతి, పలివెల వీరబాబు, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమళ్ల పద్మ మద్దతు తెలియజేసారు. అంగన్వాడి జిల్లా కమిటీ సభ్యులు ధనలక్ష్మి, ఎస్తేరు రాణి, ఎం.రాజేశ్వరి, వీరవేణి, వీరమణి, సునీత, భాందవి, చామంతి, మంగదేవి, ఎన్. రాణి, జిల్లా కోశాధికారి రమణమ్మ, జ్యోతి, విజయ, విజయశాంతి, బుల్లెమ్మ, రత్నకుమారి, సుజాత, శ్రీ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## ఆస్సా గో ఇథి ల్ పరిశ్రమని సామర్థ్యాన్ని పెంచటానికి ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టాలి



గోకవరం జులై 10 జి ఎస్ బి వార్త : గుమ్మల దొడ్డి అసాగో ఇథైల్ ఆల్కహాల్ పరిశ్రమ ఉత్పత్తి మూడు లక్షల లీటర్ల ఆల్కహాల్ సామర్ధ్యానికి పెంచే అనుమతికి సంబంధించి ఈనెల 14వ తేదిన జరగ బోయే.... ప్రజాభిప్రాయ సేకరణ సభను అస్సాగో పరిశ్రమలో కాకుండా గుమ్మలదొడ్డి గ్రామంలో నిర్వహించాల్సిందే -- జగ్గంపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరోతి శివ గణేష్ ప్రజాభిప్రాయ సేకరణ పోలీస్ ఆంక్షల వలయంలో కాకుండా స్వచ్చందంగా ప్రజలు పాల్గొనడానికి చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్ మరియు జగ్గంపేట శాసనసభ్యుల పైన ఉంది -- జగ్గంపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరోతి శివగణేష్ గోకవరం మండలం గుమ్మల దొడ్డి గ్రామంలో నిర్మాణం చేసిన ప్రాణాంతకమైన కాలుష్యకారక అస్సాగో ఇథైలాల్కహాల్ పరిశ్రమ ప్రతిరోజు రెండు లక్షల నుండి మూడు లక్షల లీటర్ల ఉత్పత్తి సామర్ధ్యానికి పెంచుకునే దానికి.... ప్రజాభిప్రాయ సేకరణ సభను అసాగో పరిశ్రమ ఆవరణలో కాకుండా గుమ్మల దొడ్డి గ్రామం నడిబొడ్డున జరిపించాలని జగ్గంపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మరోతి శివగణేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక గోకవరం ప్రెస్ క్లబ్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో శివ గణేష్ మాట్లాడుతూ ప్రాణాంతకమైన, కాలుష్యకారక అస్సాగో పరిశ్రమ వల్ల వారి ఆరోగ్యాలు క్షీణిస్తున్నాయని ప్రజలు గగ్గోలు పెడుతున్నారని, స్థానిక శాసనసభ్యుడు మాత్రం కాలుష్యకారక పరిశ్రమ యాజమాన్యానికి అండగా ఉండి పరిశ్రమ నిర్వహణను నిరాటంకంగా జరిపిస్తూ ప్రజలకు నరక యాతన చూపిస్తున్నారని, ప్రజలకు అండగా ఉండవలసిన శాసనసభ్యుడు ప్రాణాంతకమైన పరిశ్రమ యాజమాన్యానికి అండగా నిలబడ్డారని జగ్గంపేట శాసనసభ్యులను శివ గణేష్ ఎద్దేవా చేశారు. గుమ్మలదొడ్డి, అచ్యుతాపురం, బాబాజీ పేట, వెదురుపాక గ్రామాలకు స్థానిక జగ్గంపేట శాసనసభ్యుడు ఏ అధికారిక కార్యక్రమానికి కానీ, మరే ఇతర కార్యక్రమాలు కానీ హాజరు కావడానికి భయపడుతున్నారని, అస్సాగో పరిశ్రమ పట్ల ఆ ప్రాంత ప్రజలు నిలదీస్తారని భయపడి ఆ ప్రాంతానికి శాసనసభ్యుడు వెళ్ళడానికి భయపడుతున్నారని శివ గణేష్ జగ్గంపేట శాసనసభ్యుడు దుయ్య భట్టారు. ప్రాణాంతకమైన అసాగో పరిశ్రమ గుమ్మల దొడ్డి గ్రామం నుండి తరలించుకుపోయే వరకు కాంగ్రెస్ పార్టీగా ప్రజల తరపున పోరాడుతూనే ఉంటామని శివ గణేష్ భరోసా ఇచ్చారు. జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, సబ్ కలెక్టర్, తహసీల్దార్ తదితరులు ప్రజాభిప్రాయ సేకరణ పై ప్రచారం చేయవలసిన అవసరం ఉందని, ప్రజాభిప్రాయ సేకరణ రోజు పోలీస్ ఆంక్షలు లేకుండా ప్రజలందరూ, రాజకీయ పార్టీల ప్రతినిధులు, స్వచ్చంద సంస్థల ప్రతినిధులు, పర్యావరణ సంరక్షణ కార్యకర్తలు తదితరులు పాల్గొనే విధంగానూ, ఆయా బాధిత గ్రామాల ప్రజలు వారి వారి అభ్యంతర, నిరభ్యంతర నిర్ణయాలను తెలియజేసే దానికి అవకాశం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని మీడియా ముఖంగా శివ గణేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ నక్క సత్యనారాయణ, గోకవరం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుర్రాల రత్నాజీరావు, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ సెక్రటరీ గొంప కొండబాబు యాదవ్, బ్లాక్ టు అధ్యక్షులు బొల్లం బాపిరాజు, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బదిరెడ్డి ప్రసాద్, జగ్గంపేట నియోజకవర్గం రైతు కాంగ్రెస్ అధ్యక్షులు కోలపల్లి వీర వెంకటరమణ, జిల్లా కాంగ్రెస్ సభ్యులు మానేపాటి అప్పారావు, గోకవరం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏగుపాటి మహేష్ బాబు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆయా బాధిత గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## గోకవరం లో నూతన LG షోరూం "హసీనా ఎంటర్ప్రైజెస్" ఘన ప్రారంభం

**ముఖ్య అతిథిగా పాల్గొన్న కాకినాడ జిల్లా పార్టీ అధ్యక్షులు శ్రీ జ్యోతుల నవీన్ గారి సతీమణి శ్రీమతి జ్యోతుల లక్ష్మీదేవి గారు**



గోకవరం, జులై 10 జి ఎస్ బి వార్త : గోకవరం పట్టణంలో ప్రముఖ వ్యాపారవేత్తలైన హసీనా ఎంటర్ప్రైజెస్ వారి నూతన **LG** ఎలక్ట్రానిక్స్ షోరూం ప్రారంభోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాకినాడ జిల్లా పార్టీ అధ్యక్షులు శ్రీ జ్యోతుల నవీన్ గారి సతీమణి శ్రీమతి జ్యోతుల లక్ష్మీదేవి గారు విచ్చేసి రిబ్బన్ కట్ చేసి షోరూంను ప్రారంభించారు. ఆమె వెంట పార్టీ నాయకులు, గోకవరం మాజీ జడ్పిటిసి సభ్యులు పాలూరి బోసు బాబు, గోకవరం మండల టిడిపి సీనియర్ నాయకులు మంగ రౌతు రామకృష్ణ, పాలాడి శ్రీనివాస్, గోపీనాథ్, భరత్ స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీమతి జ్యోతుల లక్ష్మీదేవి గారు మాట్లాడుతూ, "గోకవరం వంటి గ్రామీణ ప్రాంతంలో ూ+ వంటి అంతర్జాతీయ బ్రాండ్ షోరూం రావడం స్థానికులకు ఎంతో గర్వకారణం. హసీనా ఎంటర్ప్రైజెస్ వారు నాణ్యమైన ఉత్పత్తులను సరసమైన ధరలకు అందిస్తామని హామీ ఇస్తున్నారు. ఇలాంటి వ్యాపారాలు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు, ప్రాంత అభివృద్ధికి దోహదపడతాయి. షోరూం యజమానులకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు" అని అన్నారు. హసీనా ఎంటర్ప్రైజెస్ నిర్వాహకులు మాట్లాడుతూ, "ూ+ యొక్క లేటెస్ట్ టీవీలు, ఫ్రిజ్ లు, వాషింగ్ మిషన్లు, ూజ లు మరియు ఇతర హోమ్ అప్లయన్స్ లు అన్ని మోడల్స్ ఇక్కడ లభిస్తాయి. ప్రారంభోత్సవం సందర్భంగా ప్రత్యేక ఆఫర్లు మరియు ఈజీ జువీ× సౌకర్యాలు కూడా అందుబాటులో ఉన్నాయి" అని తెలిపారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని నూతన షోరూంను సందర్శించారు. చివరగా అతిథులకుస్వీట్లు పంపిణీ చేశారు.

## సమస్యల పరిష్కారమే ప్రజా దర్బార్ లక్ష్యం

**: ఎమ్మెల్యే వనమాడి కొండబాబు**




కాకినాడ సిటీ జూలై 10 జి ఎస్ బి వార్త : ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటికి సత్వర పరిష్కారం చూపడమే ప్రజా దర్బార్ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) పేర్కొన్నారు. శుక్రవారం కాకినాడలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన 'ప్రజా దర్బార్' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని, వారి నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండబాబు మాట్లాడుతూ... ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ఈ ప్రజా దర్బార్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ న్యాయం చేయడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని, ప్రజా సేవే పరమావధిగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. ప్రజా దర్బార్‌లో అందిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, వాటి పరిష్కారానికి పూర్తి స్థాయిలో కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మళ్లీపూడి వీరు, కూటమి పక్షాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.


## నాణ్యతా ప్రమాణాలతో పునః నిర్మాణ పనులు

**....స్థపతి ఎడ్వైజర్ సుందరరాజన్**

**చరిత్రలో నిపిచిపోయేలా నిర్మాణం**

**వెయ్యి సంవత్సరాలైన చెక్కుచెదరదు - గ్రామ ప్రజలు అదృష్టవంతులు**

ఐ. పోలవరం జులై 11సి( జియస్ బి వార్త) మురమళ్ల: నిత్య కల్యాణం పచ్చతోరణం గా విరాజిల్లుతున్న మురమళ్ల శ్రీ భద్రకాళి సమేత శ్రీ వీరేశ్వర స్వామి వారి ఆలయ పునః నిర్మాణ పనులు పూర్తి నాణ్యతా ప్రమాణాలతో వేగవంతం గా జరుగుతున్నాయని దేవాదాయశాఖ స్థపతి ఎడ్వైజర్ శ్రీ సుందరరాజన్ పేర్కొన్నారు. శుక్రవారం ఆలయ పునః నిర్మాణ పనులను చైర్మన్ దాట్ల రామకృష్ణం రాజు, అర్చకులు బ్రహ్మశ్రీ యనమండ్ర సత్య సీతారామ శర్మ తో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా ఆలయ మాట్లాడుతూ శ్రీ స్వామి వారి ఆలయం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. అనుభవజ్ఞులై శిల్పి లతో ఆలయాన్ని నిర్మిస్తున్నారని ఇప్పుడు నిర్మించే ఆలయం సుమారు వెయ్యి సంవత్సరాలైన చెక్కుచెదరకుండా నిర్మాణం రూపుదిద్దు కుంటోందని తెలిపారు. ప్రస్తుతం బేస్ మెంట్ పనులు పూర్తఅయ్యి గర్భాలయానికి సంభందించిన జరుగుతున్నాయని పనులు శాఖ పరంగా ఇంజినీరింగ్ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నారని అన్నారు. గ్రామ ప్రజలు ఎంతో అదృష్టం చేసుకొన్నారని అన్నారు. నిర్మాణ వివరాలు అడిగి తెలుసుకున్నారు. నమూనా పరిశీలించారు. పలు సూచనలు సలహాలు అందించారు. ఏర్పాట్లు అసిస్టెంట్ కమిషనర్ వి. సత్యనారాయణ పర్యవేక్షించారు. తొలుత స్వామి వారిని అమ్మవారిని దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపారు. శేష వస్త్రం, ప్రసాదం చిత్ర పటం అందించి వేద ఆశీర్వచనం అందించారు.



## పీజీఆర్ఎస్‌లో ప్రజల సమస్యల స్వీకరణ




ఐ. పోలవరం జులై11( జియస్ బి వార్త) మురమళ్ళలోని శాసనసభ్యుల వారి క్యాంపు కార్యాలయంలో ఈరోజు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించబడింది. అర్జీదారుల నుంచి వినతులను స్వీకరించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు శ్రీ గుత్తుల సాయి గారు, ఐ. పోలవరం మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు సాగిరాజు సూరిబాబు నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన అర్జీలను అందజేశారు

## దొంగతనం అనుమానంతోనే యువకుడి హత్య :

**ముగ్గురు నిందితుల అరెస్ట్**



కాకినాడ సిటీ జూలై 10 జి ఎస్ బి వార్త : కాకినాడలో కలకలం రేపిన మొజ్జు సతీష్ (21) అనే యువకుడి హత్య కేసును పోలీసులు ఛేదించారు. ఈ కేసులో ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్లు జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) డాక్టర్ మహంతి కిషోర్ కుమార్ వెల్లడించారు. శుక్రవారం కాకినాడ త్రీటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన కేసు వివరాలను మీడియాకు వెల్లడించారు. గత మే నెల 10వ తేదీన స్థానిక సాంబమూర్తినగర్ రెండో వీధిలో రేచర్లపేటకు చెందిన మొజ్జు సతీష్ మృతదేహం అనుమానాస్పద స్థితిలో పడి ఉంది. దీనిపై త్రీటౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోస్టుమార్టం నివేదికలో సతీష్‌ది సహజ మరణం కాదని, హత్యకు గురైనట్లు తేలడంతో పోలీసులు దీనిని హత్య కేసుగా మార్చి విచారణ ముమ్మరం చేశారు. పోలీసుల దర్యాప్తులో షాకింగ్ నిజాలు వెలుగులోకి వచ్చాయి. నిందితుల్లో ఒకరైన కుంచె ప్రభుతేజ ఇన్స్టాగ్రామ్‌లో "కాకినాడ కుర్రోడు" పేరుతో వీడియోలు (రీల్స్) చేస్తుంటాడు. మృతుడు సతీష్ అతని వద్ద హెల్పర్ గా పనిచేస్తూ, వారి ఇంట్లోనే నివసించేవాడు. అయితే, గతంలో ప్రభుతేజ ఇంట్లో రూ.30,000 నగదుతో పాటు మూడు సెల్ ఫోన్లు దొంగతనానికి గురయ్యాయి. ఈ దొంగతనం సతీష్ చేశాడనే అనుమానంతో డబ్బులు తిరిగి ఇవ్వాలని నిందితులు ఒత్తిడి తెచ్చారు. సతీష్ నగదును తిరిగి ఇవ్వకపోగా, వారిపైనే ఎదురుతిరిగి దూషించడంతో ఆగ్రహించిన నిందితులు అతడిని హతమార్చాలని పథకం వేశారు. ఇన్‌చార్జ్ ఎస్డీపిఓ కిషోర్ కుమార్ పర్యవేక్షణలో త్రీటౌన్ ఇన్‌స్పెక్టర్ కె.వి.ఎస్. సత్యనారాయణ నేతృత్వంలోని ప్రత్యేక క్రైమ్ బృందాలు రంగంలోకి దిగి కుంచె ప్రభు తేజ, కుంచె నాని, పెరుగు అంజలి అలియాస్ రాణి నిందితులను అదుపులోకి తీసుకున్నారు. హత్యకు ఉపయోగించిన మసాలా దంచే కర్ర, ప్లాస్టిక్ గొట్టం, నేరంలో వాడిన మోటార్ సైకిల్ మరియు ఒక సెల్ ఫోన్. సకాలంలో కేసును ఛేదించి నిందితులను అరెస్ట్ చేసిన త్రీటౌన్ పోలీస్ సిబ్బందిని ఎస్పీ అభినందించారు. ఈ సమావేశంలో త్రీటౌన్ పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కలెక్టరేట్, జిల్లా కోర్టు కాంప్లెక్సులో ప్రతివారం ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్

**కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ**



కాకినాడ సిటీ జూలై 10 జి ఎస్ బి వార్త : కాకినాడ నగరంలోని జిల్లా కలెక్టరేట్, జిల్లా కోర్టు (డిస్ట్రిక్ట్ కోర్టు) కాంప్లెక్సులో ప్రతి వారం ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ నిర్వహించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు చేపట్టనున్నట్లు కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం ఉదయం నగరంలోని 37వ డివిజన్ పరిధిలో ఉన్న జిల్లా కలెక్టరేట్, జిల్లా కోర్టు కాంప్లెక్సును కమిషనర్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యాలయాల పరిసరాల్లో పెరిగిన పిచ్చిమొక్కలను తొలగించడంతో పాటు పరిశుభ్రత పనులను పర్యవేక్షించారు. ప్రజలు అధిక సంఖ్యలో రాకపోకలు సాగించే ప్రభుత్వ కార్యాలయాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, జిల్లా కలెక్టరేట్, జిల్లా కోర్టు కాంప్లెక్సులో ఇకపై ప్రతి వారం ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ నిర్వహించి పిచ్చిమొక్కల తొలగింపు, చెత్త సేకరణ, పరిసరాల శుభ్రత పనులను క్రమం తప్పకుండా చేపడతామని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించడం నగరపాలక సంస్థ బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వీచరణ్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆదినారాయణ, శానిటేషన్ సూపర్వైజర్ రాంబాబు, శానిటేషన్ ఇన్స్పెక్టర్ ఎ. సత్తిబాబు, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బండి నరేంద్ర, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణాల అనుమతులు మరింత సులభతరం

**రాజమహేంద్రవరం, జులై 10** :నగరపాలక సంస్థ పరిధిలో భవన నిర్మాణాల అనుమతుల ప్రక్రియను మరింత సరళీకృతం చేసి, ఎటువంటి జాప్యం లేకుండా సేవలు అందించేలా చర్యలు చేపట్టినట్లు , జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్, రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ కమిషనర్ రాహుల్ మీనా తెలిపారు. గురువారం నగరపాలక సంస్థ కార్యాలయంలోని పీజీఆర్ఎస్ హాల్‌లో జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్‌తో కలిసి కాన్ఫెడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్స్ ఆఫ్ ఇండియా (క్రెడాయ్) రాజమహేంద్రవరం శాఖ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నగరంలో రోడ్ల విస్తరణ, మౌలిక వసతుల కల్పన, భవన నిర్మాణ అనుమతుల ప్రక్రియపై విస్తృతంగా చర్చించారు. నైతిక విలువలు, పారదర్శకతను పెంపొందిస్తూ వినియోగదారుల ప్రయోజనాలే లక్ష్యంగా తమ సంఘం సేవలు అందిస్తోందని క్రెడాయ్ సభ్యులు తెలిపారు. నగరపాలక సంస్థకు ఆదాయం పెరిగేలా, నిర్మాణ రంగం మరింత అభివృద్ధి చెందేలా తమ విలువైన సూచనలు, సలహాలను అందజేశారు. నూతన లేఅవుట్లు, అభివృద్ధి చెందుతున్న నిర్మాణ ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సరఫరా, వీధి దీపాలు వంటి పౌర మౌలిక సదుపాయాలను మెరుగుపర్చాలని సభ్యులు కోరారు. గత గోదావరి పుష్కరాల సందర్భంగా నగరంలో రోడ్ల విస్తరణ చేపట్టిన విషయాన్ని ప్రస్తావిస్తూ, రానున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని ప్రాధాన్యత క్రమంలో మరిన్ని రోడ్లను విస్తరించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.

Printed&published by on behalf (owner) Editor : GUNIPE SOBHAN BABU , Divya Publications, 4-160, DIWAN THOTA, PENUGUDURU, KAKINADA, ANDHRA PRADESH - 533016. printed at Rainbow printers ,6-84, SAIBABAPUNTHA ROAD, HUKUMPETA, RAJAHMUNDRY RURAL, EAST GODAVARI, ANDHRA PRADESH - 533107.RNI APBIL/26/A4072.email sobhangunipe@gmail.com.cell 9848899351.



# సినీ కబుర్లు

## అక్కినేని అఖిల్ ఇప్పుడు క్లీన్ 'లెనిన్' అవతారం ఎత్తాడు

నటీనటులు: అక్కినేని అఖిల్ - భాగ్యశ్రీ బోర్సే - ప్రమోద్ - శివాజీ- బ్రహ్మాజీ- ఈశ్వరి రావు - సునీల్-వడ్లమాని శ్రీనివాస్- గెటప్ శ్రీను- శరణ్య ప్రదీప్ తదితరులు సంగీతం: తమన్ ఛాయాగ్రహణం: లియోన్ బ్రిట్టో నిర్మాతలు: నాగవంశీ - అక్కినేని నాగార్జున రచన - దర్శకత్వం: మురళి కిషోర్ అబ్బూరు పదేళ్లకు పైగా ప్రయత్నిస్తున్నా హీరోగా నిలదొక్కుకోలేక ఇబ్బంది పడుతున్న అక్కినేని అఖిల్ ఇప్పుడు క్లీన్ 'లెనిన్' అవతారం ఎత్తాడు. 'వినరో భాగ్యము విష్ణు కథ' దర్శకుడు మురళి కిషోర్ అబ్బూరు రూపొందించిన ఈ చిత్రం ఈ రోజే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మరి అక్కినేని కుర్రాడికి ఇప్పుడైనా కోరుకున్న హిట్ పడిందా? తెలుసుకుందాం పదండి. కథ: చిత్తూరు జిల్లాలో భారతం మిట్ట అనే ఊరిలో అనాథ అయిన లెనిన్ (అఖిల్)ను వసంత్ (ప్రమోద్) చేరదీసి తనతో పాటుగా తన కుటుంబంలో ఒకడిగా పెరిగేలా చేస్తాడు. వసంత్ కుటుంబానికే కాదు.. ఆ ఊరిలో అందరికీ తలలో నాలుకలా ఉంటూ లెనిన్ అందరికి ఇష్టుడిగా మారతాడు. లెనిన్.. భారతి (భాగ్యశ్రీ బోర్సే) ఒకరినొకరు ఇష్టపడి పెళ్ళిచేసుకోవాలని అనుకుంటారు. అంతలో అనూహ్య పరిస్థితుల్లో భారతిని ప్రమోద్ పెళ్లి చేసుకోవడానికి సిద్ధపడతాడు. మరి ప్రమోద్ తోనే భారతి పెళ్లి జరిగిందా..భారతిని లెనిన్ వదులుకున్నాడా.. ఈ పెళ్లి వ్యవహారం భారతి మిట్టలో ఎలాంటి పరిణామాలకు దారి తీసింది అన్నది.మిగతా కథ. కథనం - విశ్లేషణ: ఏ హీరో కూడా నేరుగా స్టార్ అయిపోడు. సినిమాలు క్లిక్ అయితే స్టార్ ఇమేజ్ ఆటోమేటిగ్గా వస్తుంది. పెద్ద ఫ్యామిలీ బ్యాగ్రౌండ్ వల్ల ఒక హీరోకు హైప్ వచ్చినా.. దాన్ని నిలబెట్టే సినిమా పడితేనే కెరీర్లో పైకి ఎదిగే అవకాశముంటుంది. అక్కినేని అఖిల్ కెరీరే ఇందుకు ఉదాహరణ. అరంగేట్రానికి ముందే విపరీతమైన హైప్ తెచ్చుకున్నప్పటికీ.. సరైన సినిమాలు చేయకపోవడం వల్ల కెరీర్ మొదలైన పదేళ్ల తర్వాత కూడా క్రాస్ రోడ్స్‌లోనే నిలబడ్డాడు అక్కినేని కుర్రాడు. ఆలస్యంగా తత్వం బోధ పడిందో ఏమో.. ఈసారి మాస్ ఇమేజ్.. ఎలివేషన్లు అంటూ నేల విడిచి సాము చేయకుండా 'లెనిన్' రూపంలో కథ ప్రధానంగా సాగే సినిమాతో ప్రేక్షకుల ముందకు వచ్చాడు అఖిల్. హీరో కోసం కథ అని కాకుండా.. కథలో భాగంగా హీరో అనిపించే సినిమా చేశాడతను. పల్లెటూరి నేపథ్యంలో ఇలాంటి సినిమాలు కొత్తేమీ కాదు. కానీ ఆసక్తికరమైన పాత్రలు.. థ్రిల్లర్ సినిమాల తరహా ట్విస్టులతో ప్రేక్షకులకు భిన్నమైన అనుభూతిని పంచే ప్రయత్నం చేసింది 'లెనిన్'. ఐతే డ్రామా అనుకున్నంతగా పండకపోవడం.. పాత్రల మధ్య ఎమోషనల్ కనెక్ట్ మిస్ కావడం వల్ల 'లెనిన్' గొప్ప అనుభూతిని అయితే అందించలేకపోయింది. అదే సమయంలో 'లెనిన్' బోరింగ్ అనే ఫీలింగ్ కూడా కలిగించదు. రెండున్నర గంటలు అలా అలా టైంపాస్ అయితే చేయించేస్తుంది. చిత్తూరు జిల్లాలోని పల్లెటూళ్లలో ఏటా జరిగే మహాభారత నాటక ప్రదర్శన నేపథ్యంలో సాగే 'లెనిన్'లో భారతాన్ని పోలిన పాత్రలు.. కథను చూపించాడు దర్శకుడు మురళీ కిషోర్. మహా భారతంలో ఉండే స్నేహం.. నమ్మక ద్రోహం.. కుట్రలు కుతంత్రాలు.. అనుమానాలు.. అవమానాలు.. అన్నీ ఈ కథలోనూ చూడొచ్చు. కథ విషయంలో మురళి ఎంతో కసరత్తు చేసిన విషయం తెరపై కనిపిస్తుంది. ప్రతి ముఖ్య పాత్రకూ కథలో ప్రాధాన్యం ఉండేలా చూసుకున్నాడు. కాకపోతే పాత్రలు బాగున్నా.. ఒక పాత్రకు ఇంకో పాత్రకు మధ్య కనెక్షన్ కానీ.. కాన్ఫ్లిక్ట్ కానీ బలంగా లేకపోవడమే 'లెనిన్'కు మైనస్ అయింది. ముఖ్యంగా హీరో హీరోయిన్ల మధ్య ప్రేమలో లోతును చూపించలేకపోవడం.. విలన్ పాత్ర విపరీత ప్రవర్తనకు.. అతను పగతో రగిలిపోవడానికి బలమైన కారణాన్ని పెట్టకపోవడం వల్ల సినిమాలో ఎమోషన్ క్యారీ అవ్వలేదు. మొదట్లో ప్రేమ సన్నివేశాలను చాలా మామూలుగా నడపించేయడంతో ఆ తర్వాత హీరో హీరోయిన్ల మధ్య వచ్చే ఒక ముఖ్యమైన ఎపిసోడ్లో భావోద్వేగాలు పండలేదు. విలన్ పన్నే కుట్రలకు.. అతను చేసే బీభత్సానికి సరైన కారణమే చూపించలేకపోయారు. తన పాత్ర విషయంలో ట్విస్ట్ కూడా సరిగా పండలేదు. అతను ఎందుకిలా ప్రవర్తిస్తున్నాడు.. ఇంత చేయాల్సిన అవసరం ఏముంది అనే ప్రశ్నలు తలెత్తాయంటే ఆ పాత్ర ఔచిత్యం దెబ్బ తిన్నట్లే. ఏదో ట్విస్టు కోసం ట్విస్ట్ అన్నట్లుగా ఈ పాత్రను తీర్చిదిద్దడం మైనస్ అయింది. ఈ పాత్రను అర్థవంతంగా.. లాజికల్ గా తీర్చిదిద్ది ఉంటే 'లెనిన్'లో కొన్ని ఎపిసోడ్లు బలంగా పేలేవి. అలాగే హీరో హీరోయిన్ల మధ్య బంధానికి బలమైన పునాది పడి ఉంటే.. ఇంకో ఎపిసోడ్ కూడా గుండెలు పిండేసేది. ఐతే కొన్ని లోపాల వల్ల డ్రామా అంతగా పండలేదు కానీ.. 'లెనిన్'లో విడివిడిగా సన్నివేశాలు చూస్తే బాగానే అనిపిస్తాయి. కొన్ని ఎపిసోటడ్లు బాగా పేలాయి. ఆసక్తికర ఆరంభ సన్నివేశాల తర్వాత.. లవ్ సీన్లు బోర్ కొట్టించినా.. ఎట్టా ఎట్టా-వారెవా పాటలు అలరిస్తాయి. ప్రి ఇంటర్వెల్ దగ్గర్నుంచి 'లెనిన్' మంచి టెంపోతో సాగుతుంది. ఇంటర్వెల్ ట్విస్టును బాగా ప్రెజెంట్ చేశాడు దర్శకుడు. ఇంటర్వెల్ ఎపిసోడ్ ఒక బ్యాంగ్ లాగా పేలింది. ద్వితీయార్థం కొంచెం ఎగుడుదిగుడుగా సాగినా.. కథలో వచ్చే మలుపు ప్రేక్షకులను ఎంగేజ్ చేస్తాయి. క్లైమాక్స్ యాక్షన్ ఘట్టాన్ని భారీగా- ఆసక్తికరంగా తీర్చిదిద్దారు. సినిమాలో అఖిల్ బెస్ట్ అవతార్-పెర్ఫామెన్సుని ఇక్కడ చూడొచ్చు. ఆ పాత్రలో ఒక ఊహించని కోణాన్ని కూడా దర్శకుడు ఇక్కడ పరిచయం చేస్తాడు. ఆ ట్విస్టును కథతో లింక్ చేసిన విధానం కూడా ఆకట్టుకుంటుంది. ప్రి క్లైమాక్స్ ఎపిసోడ్లో ఎమోషన్ బలంగా పండి ఉంటే.. 'లెనిన్' రేంజ్ మారిపోయేది. అయినా సరే చివరికి ఓకే అనిపిస్తుంది. కథ కోసం ట్విస్టులు అని కాకుండా ట్విస్టుల కోసం కథ అన్న ఫీలింగ్ కలిగించినప్పటికీ.. 'లెనిన్'లో మలుపులు ఈ సినిమాను ఎంగేజింగ్ గా మార్చాయి. అఖిల్ ఇంటెన్స్ పెర్ఫామెన్స్.. భాగ్యశ్రీ గ్లామర్.. అందమైన విజువల్స్.. చక్కగా చిత్రీకరించిన పాటలు.. భారీతనంతో కూడిన యాక్షన్ ఘట్టాలతో సగటు 'లెనిన్' కమర్షియల్ సినిమా నుంచి ఆశించే వినోదాన్ని అందిస్తుంది. అఖిల్ కెరీర్ ను గొప్ప మలుపు తిప్పే సినిమా కాదు కానీ.. అతడి గత చిత్రాలతో పోలిస్తే 'లెనిన్' ఎంతో బెటర్. ఎక్కువ అంచనాలు పెట్టుకోకుండా చూస్తే వాచబుల్ అనిపించే ఫిలిం ఇది. నటీనటులు: అక్కిన్టని అఖిల్.. తన అవతారంతో పాటు నటననూ మార్చుకుని పూర్తి భిన్నంగా కనిపించాడు 'లెనిన్'లో. 'ప్రెసిడెంటు గారి పెళ్ళాం'లో నాగార్జున లుక్ స్ఫూర్తితో తన గెటప్ ట్రై చేసినట్లు అనిపిస్తుంది. తన గత సినిమాల ఛాయల నుంచి పూర్తిగా బయటికి వచ్చి పల్లెటూరి కుర్రాడిగా ఒదిగిపోయే ప్రయత్నం చేశాడు అఖిల్. ముఖ్యమైన ఎపిసోడ్లలో తన నటన ఆకట్టుకుంటుంది. ప్రి క్లైమాక్సులో వచ్చే ఎమోషనల్ సీన్.. పతాక ఘట్టంలో వచ్చే యాక్షన్ ఎపిసోడ్లో అఖిల్ బాగా చేశాడు. కొన్ని చోట్ల నటన కాస్త అటు ఇటుగా అనిపించినా.. గత చిత్రాలతో పోలిస్తే అఖిల్ పెర్ఫామెన్స్ చాలా మెరుగ్గా అనిపిస్తుంది. భాగ్యశ్రీ బోర్సే తన అందంతోనే కాక అభినయంతోనూ ఆకట్టుకుంది. కెరీర్లో తొలి అడుగులు వేస్తున్న కథానాయిక ఇలాంటి పాత్రలో మెప్పించడం అంత తేలిక కాదు. తన హావభావాలు బాగున్నాయి. హీరోతో సమానంగా అనిపించే పాత్రలో కన్నడ నటుడు ప్రమోద్ బాగా చేశాడు. కొన్ని చోట్ల అతను హీరోను కూడా డామినేట్ చేశాడు. ఎత్తిరాజులు పాత్రలో శివాజీ అదరగొట్టాడు. ఈశ్వరీ రావు కూడా ఆకట్టుకుంది. సునీల్ పాత్రలో పెద్దగా విషయం లేదు. తన పెర్ఫామెన్స్ ఓకే. వడ్లమాని శ్రీనివాస్.. గెటప్ శ్రీను.. మిగతా నటీనటులంతా తమ పాత్రల పరిధిలో బాగానే చేశారు. సాంకేతిక వర్గం: 'లెనిన్'కు తమన్ సంగీతం అతి పెద్ద ఆకర్షణ. ఎట్టా ఎట్టా.. వారెవా




సాంగ్స్ వీనుల విందుగానే కాదు కనువిందుగానూ అనిపిస్తాయి. మిగతా పాటలు కూడా బాగున్నాయి. కానీ పాటల ప్లేస్మెంట్ అంత బాగా లేదు. అసందర్భంగా వచ్చి పడ్డ ఫీలింగ్ కలిగిస్తాయి. తమన్ బీజీఎం బాగుంది. కొన్ని చోట్ల అవసరానికి మించిన ఎలివేషన్ ఇచ్చినట్లు అనిపిస్తుంది కానీ.. చాలా వరకు బీజీఎం సన్నివేశాలకు బలం చేకూర్చింది. లియాన్ బ్రిట్టో విజువల్స్ ఆకట్టుకుంటాయి. ప్రొడక్షన్ వాల్యూస్ బాగా కుదిరాయి. క్వాలిటీ సినిమా చూస్తున్న భావన కలిగేలా బాగా ఖర్చు పెట్టి సినిమా తీశారు. రైటర్ కమ్ డైరెక్టర్ మురళి కిషోర్ అబ్బూరు.. కథ విషయంలో మెప్పించాడు. హీరో చుట్టూ కథను తిప్పకుండా.. కథలో హీరోను భాగం చేయడం బాగుంది. మహాభారతం అల్లుకున్న తన కథ ఆసక్తి రేకెత్తిస్తుంది. పాత్రలు కూడా బాగున్నాయి. కానీ క్యారెక్టర్ల మధ్య ఎమోషనల్ కనెక్ట్ ఏర్పడేలా చేయడంలో దర్శకుడు తడబడ్డాడు. విలన్ పాత్రను ఇంకా అర్థవంతంగా తీర్చిదిద్ది.. హీరో హీరోయిన్ల మధ్య బలమైన బాండింగ్ ను చూపించి ఉంటే 'లెనిన్' మంచి అనుభూతిని కలిగించేది. రైటింగ్-టేకింగ్ లో తన ఎఫర్ట్ కనిపించినా.. ఇంకొంచెం కసరత్తు చేయాల్సింది అనిపిస్తుంది.

## తమన్నా ఫైన్ జ్యువెలరీ మ్యాజిక్..

మిల్కీ బ్యూటీ తమన్నా భాటియా కేవలం సినిమాలతోనే కాకుండా బిజినెస్ ఉమన్‌గానూ దూసుకుపోతోంది. తాజాగా ఆమె తన సొంత బ్రాండ్ 'తమన్నా ఫైన్ జ్యువెలరీ' ప్రమోషన్స్ కోసం చేసిన రాయల్ ఫోటోషూట్ సోషల్ మీడియాను ఊపేస్తోంది. "రేపటి రూపాన్ని మార్చడానికి, ఇవాళ ఎన్నో విప్లవాత్మక మార్పులు కావాలి" అంటూ క్రేజీ క్యాప్షన్‌తో ఆమె షేర్ చేసిన లుక్ అదిరిపోయింది. ఇక పెరల్స్, డైమండ్స్ కలబోసిన నగలు ధరించి, క్లాసీ అండ్ మోడ్రన్ ఔట్‌ఫిట్‌లో తమన్నా ఇచ్చిన పోజులు ఫ్యాన్స్‌ను ఫిదా చేస్తున్నాయి.చాశ్రీంశీ =ముఁఈ - అల్లు అర్జున్ సినిమాపై లోకేష్ క్లారిటీ.. ఫ్యాన్స్ ఊహించని ట్విస్ట్! ముత్యాలు, వజ్రాల కలబోతగా లగ్జరీ లుక్: తమన్నా తన లేటెస్ట్ జ్యువెలరీ క్యాంపెయిన్ కోసం ముత్యాలు, వజ్రాల కాంబినేషన్‌లో అద్భుతమైన డిజైన్లను ధరించింది. స్నో అండ్ గోల్డ్ టోన్స్ లో ఉన్న స్టాకబుల్ బ్యాండ్స్, లేయర్డ్ నెక్లెస్, స్టేట్‌మెంట్ ఇయర్ రింగ్స్‌తో ఆమె లుక్ చాలా రిచ్‌గా అనిపించింది. ఆధునిక కాలంలో ప్రతిరోజూ ధరించేలా, ఎంతో వర్సటైల్‌గా ఉండేలా ఈ నగలను తమన్నా డిజైన్ చేయించడం విశేషం. అవుట్‌ఫిట్ అదుర్స్.. సింపుల్ అండ్ క్లాస్: ఈ ఫోటోషూట్‌లో తమన్నా వేసుకున్న డ్రెస్ కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. న్యూట్రల్ కలర్‌లో ఉన్న ప్రీమియం రిబ్బెడ్ క్నిట్ వేర్ కో ఆర్డ్ సెట్‌లో ఆమె మెరిసిపోయింది. ఇక స్లీవ్‌లెస్ హాల్టర్ స్టైల్ టాప్, దానికి మ్యాచింగ్‌గా ఉన్న హై-వేస్టెడ్ వైడ్-లెగ్ ట్రౌజర్స్ ఆమెకు పర్ఫెక్ట్ లుక్ ఇచ్చాయి. నగలలోని మెరుపులు స్పష్టంగా కనిపించేలా, ఎలాంటి హంగులు లేకుండా సింపుల్‌గా ఉండేలా ఈ మెటీరియల్‌ను ఎంచుకున్నారు. బాలీవుడ్‌లో విజువల్ వండర్ 'వ్వాన్': ఇక సినిమాల విషయానికి వస్తే.. తమన్నా బాలీవుడ్‌లో ఒక భారీ ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. సిద్ధార్థ్ మల్హోత్రా, తమన్నా లీడ్ రోల్స్ లో దీపక్ కుమార్ మిశ్రా దర్శకత్వంలో తెరకెక్కుతున్న విజువల్ వండర్ మూవీ 'వ్వాన్' ఈ సినిమాను ఈ ఏడాది సెప్టెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయబోతున్నట్లు ప్రముఖ ట్రేడ్ అనలిస్ట్ తరణ్ ఆదర్శ్ అధికారికంగా ట్వీట్ చేశారు. హిందీ ఇండస్ట్రీపైనే తమన్నా భారీ ఆశలు: ఇటీవలి కాలంలో సౌత్ లో అగ్ర హీరోల సరసన అవకాశాలు కొద్దిగా తగ్గడంతో తమన్నా తన బాలీవుడ్ జర్నీపైనే పూర్తి ఫోకస్ పెట్టింది. ఇక ఇప్పటికే పలు క్రేజీ హిందీ సినిమాలు, విభిన్నమైన వెబ్ సిరీస్‌లతో అక్కడి ఆడియన్స్‌కు బాగా దగ్గరైంది. ఇప్పుడు రాబోతున్న 'వ్వాన్' చిత్రంతో బాలీవుడ్‌లో ఒక సాలిడ్ సక్సెస్ అందుకొని, తన రేంజ్‌ను మరికొంత పెంచుకోవాలని మిల్కీ బ్యూటీ గట్టి ప్లాన్‌తో ఉంది. ఒకవైపు నటిగా క్రేజీ సినిమాల్లో నటిస్తూనే, మరోవైపు 'తమన్నా ఫైన్ జ్యువెలరీ'తో బిజినెస్‌లోనూ సత్తా చాటుతోంది ఈ బ్యూటీ. ఫ్యాషన్ ప్రపంచంలో లగ్జరీ, స్టైల్‌కు కేరాఫ్ అడ్రస్‌గా మారిన తమన్నా.. అటు బిజినెస్‌లో, ఇటు సెప్టెంబర్ 25న రాబోతున్న 'వ్వాన్' సినిమాతో బాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద ఎలాంటి వండర్స్ క్రియేట్ చేస్తుందో చూడాలి.



## రామ్‌తో రిలేషన్‌కు హింట్ ఇచ్చేసిందా?




టాలీవుడ్‌లో ఈ జెనరేషన్ కు చెందిన హీరోయిన్లలో భాగ్యశ్రీ బోర్సే పేరు బాగా వినిపిస్తోంది. అందం, స్క్రీన్ ప్రెజెన్స్‌తో అవకాశాలు అందుకుంటున్న ఈ నటి తాజాగా అఖిల్ అక్కినేని సరసన నటించిన లెనిన్ సినిమా ప్రమోషన్స్‌లో చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో పెద్ద డిస్కషన్ కు దారితీశాయి. ముఖ్యంగా ఆమె చెప్పిన ఒక్క సమాధానం.. ఇప్పటికే ప్రచారంలో ఉన్న డేటింగ్ రూమర్లకు మరింత ఊపునిచ్చింది. లెనిన్ ప్రమోషన్స్‌లో భాగంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో భాగ్యశ్రీకి ఫ్రెండ్, మ్యారీ, డేట్ అనే రాపిడ్ ఫైర్ టాస్క్ ప్రశ్న ఎదురైంది. మీరు వర్క్ చేసిన కో స్టార్స్ లో టాలీవుడ్ హీరోల్లో ఎవరిని ఫ్రెండ్‌గా ఎంచుకుంటారు? ఎవరితో డేటింగ్‌కు వెళ్తారు? ఎవరిని పెళ్లి చేసుకుంటారు? అనే ప్రశ్నలకు ఆమె సరదాగా స్పందించారు. ముందు ఫ్రెండ్ గా అఖిల్ ను సెలెక్ట్ చేసుకుంటానని చెప్పింది. తాను ఇప్పటివరకు కలిసి నటించిన కో స్టార్స్ అందరికీ పెళ్లైపోయిందని, ఇక మిగిలింది ఒక్కరేనని నవ్వుతూ చెప్పింది. అయితే ఇక్కడ భాగ్యశ్రీ రామ్ పేరు డైరెక్ట్ గా చెప్పకపోయినా, సోషల్ మీడియాలో మాత్రం అది రామ్ పోతినేని ను ఉద్దేశించి చేసిన కామెంటే అని ఫ్యాన్స్, నెటిజన్లు పెద్ద ఎత్తున కామెంట్లు చేస్తున్నారు. ఈ కామెంట్స్ వెనుక మరో కారణం కూడా ఉంది. భాగ్యశ్రీ, రామ్ పోతినేని కలిసి ఆంధ్ర కింగ్ తాలూకా సినిమాలో నటించారు. ఆ సినిమా షూటింగ్ ప్రారంభమైనప్పటి నుంచే వీరిద్దరి మధ్య సన్నిహిత్యం పెరిగిందనే ప్రచారం సోషల్ మీడియాలో కొనసాగుతోంది. ఒకే లొకేషన్‌లో ఉన్నట్లు కనిపించే ఫోటోలను వేర్వేరుగా పోస్ట్ చేయడం, ఒకే సమయాల్లో విదేశీ ట్రిప్‌లకు వెళ్లారనే ఊహాగానాలు అప్పట్లో వైరల్ అయ్యాయి. అయితే ఆ వార్తలపై ఇద్దరూ ఎప్పుడూ రియాక్ట్ అవలేదు. ఇప్పుడు భాగ్యశ్రీ చేసిన ఈ తాజా కామెంట్స్‌తో ఆ పాత రూమర్లు మరోసారి తెరపైకి వచ్చాయి. కొందరు ఫ్యాన్స్ ఇది కేవలం రాపిడ్ ఫైర్‌లో ఇచ్చిన సరదా సమాధానం మాత్రమే అంటుండగా, మరికొందరు మాత్రం ఆమె ఇన్‌డైరెక్ట్‌గా తన మనసులోని మాట బయటపెట్టిందేమోనని డిస్కస్ చేస్తున్నారు. అయితే ప్రస్తుతం వరకు భాగ్యశ్రీ బోర్సే లేదా రామ్ పోతినేని తమ రిలేషన్‌పై ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. అందువల్ల ఇద్దరి మధ్య రిలేషన్ ఉందని లేదా పెళ్లి చేసుకోబోతున్నారని చెప్పేందుకు ఇప్పటివరకు ఎలాంటి ప్రూఫ్స్ లేవు. కానీ భాగ్యశ్రీ చేసిన ఈ ఒక్క కామెంట్ మాత్రం మరోసారి ఇద్దరి పేర్లను ట్రెండింగ్‌లోకి తీసుకొచ్చింది. ఫ్యూచర్ లో ఈ రూమర్లపై వారేమైనా రియాక్ట్ అవుతారా? ఇవి కేవలం ఆడియన్స్ ఊహాగానాలుగానే మిగిలిపోతాయా? అన్నది చూడాలి.



GODAVARI BHAVISHATH

VAARTHA

GODAVARI SPECIAL BULLITIN

# LGBTQ+ Cruise Denied Entry to Egypt After Turkey Rejection



A Mediterranean cruise carrying thousands of LGBTQ+ travellers, most of them gay men, was denied entry to Egypt after Turkish authorities had already barred the vessel from docking at two scheduled ports, forcing repeated itinerary changes. The Virgin Voyages Scarlet Lady, chartered by Atlantis Events for a 10-night Mediterranean cruise that departed Athens on July 5, was turned away from Alexandria just hours before its scheduled arrival, according to Atlantis Events President and CEO Rich Campbell.

"We were given full approval to arrive in Egypt and just four hours before we picked up the pilot and customs officers we were told that the ship would not be allowed to enter the harbor," Campbell said in an email to USA TODAY. He added that no explanation was provided for the decision. The Alexandria stop had been added after Turkish authorities refused permission for the ship to dock at the planned ports of Kusadasi and Istanbul, reportedly citing "moral standards," according to Atlantis Events.

Passengers were informed through the ship's onboard app that Scarlet Lady had been denied entry into Egyptian waters and that the company was working to secure an alternative destination. The cruise operator expressed disappointment over the repeated disruptions, while Egyptian port authorities had not responded to requests for comment at the time of reporting.A Mediterranean cruise carrying thousands of LGBTQ+ travellers, most of them gay men, was denied entry to Egypt after Turkish authorities had already barred the vessel from docking at two scheduled ports, forcing repeated itinerary changes.

The Virgin Voyages Scarlet Lady, chartered by Atlantis Events for a 10-night Mediterranean cruise that departed Athens on July 5, was turned away from Alexandria just hours before its scheduled arrival, according to Atlantis Events President and CEO Rich Campbell. "We were given full approval to arrive in Egypt and just four hours before we picked up the pilot and customs officers we were told that the ship would not be allowed to enter the harbor," Campbell said in an email to USA TODAY. He added that no explanation was provided for the decision.

The Alexandria stop had been added after Turkish authorities refused permission for the ship to dock at the planned ports of Kusadasi and Istanbul, reportedly citing "moral standards," according to Atlantis Events. Passengers were informed through the ship's onboard app that Scarlet Lady had been denied entry into Egyptian waters and that the company was working to secure an alternative destination. The cruise operator expressed disappointment over the repeated disruptions, while Egyptian port authorities had not responded to requests for comment at the time of reporting.

# Spain Wildfire Kills 12 Amid Extreme Heat

A wildfire killed 12 people in southern Spain as soaring temperatures gripped much of the country, Spanish authorities said early Friday. Several victims of the fire in Los Gallardos were found inside burnt-out vehicles, local media reported. Six others have been injured in the blaze, which 150 firefighters were battling. The fire broke out in a hamlet in a semi-arid area near the Sierra de Los Filabres mountains. Authorities have not confirmed the cause of the fire, but said people who called to report it said that a fallen power line had sparked a blaze that spread rapidly into a nearby forest. Spain's military emergency unit, which is deployed in major emergencies, was due to join firefighting efforts in the coming hours. The fire also led to road closures, while 1,000 residents were evacuated, according to emergency services. Regional authorities said the fire was the deadliest the region had seen to date. Juan Manuel Moreno, the regional leader of the southern Andalusia region, wrote on X that "Our hearts are heavy and we are devastated by grief."

Spain has battled frequent and severe heatwaves in recent years, with temperatures often exceeding 40°C (104°F). Wind, high temperatures and little rainfall help small wildfire grow into unchecked blazes. In June, Spain experienced several days of record-setting heat , with over 1,000 excess deaths attributed to heat. Parts of Western Europe are facing their third heatwave in six weeks.Europe is the world's fastest-warming continent, with temperatures increasing twice as fast as the global average since the 1980s, according to the European Union's Copernicus Climate Change Service. Globally, 2025 was the third-hottest year on record, bringing several intense heatwaves across Europe. Scientists warn that climate change caused in part by the burning of fuels like gasoline, oil and coal is exacerbating the frequency and intensity of heat and dryness, making certain regions more vulnerable to wildfires.

# Hormuz Lesson: India's ONGC Expands Strategic Oil Storage With New Mangalore Reserve



NEW DELHI: India's top explorer Oil and Natural Gas Corp will build a 1.75 million metric ton (MT) national strategic petroleum reserve in Mangalore, the company said ?in a stock exchange filing late Thursday. India, the world's third biggest oil importer and consumer, was hit hard by the blockade of the Strait of Hormuz after Israel-U.S. attacks on Iran. About a fifth of the world's energy ?supplies pass through the waterway.

India is enhancing ?its energy cooperation with countries, including the United Arab Emirates and Japan, to ?strengthen its emergency stockpile. ONGC would seek the federal government's permission for commercial use of the storage to be built in "national interest", it said in the filing. New Delhi already allows commercial use of a part of its strategic storage built ?at three locations - Mangalore, Padur and Vizag - in southern India to ?store up to 5.33 MT of crude. These storage facilities are managed by the ?government-owned ?Indian Strategic Petroleum Reserves Ltd.

Mangalore Refinery and Petrochemicals Ltd, a subsidiary of ONGC, operates a 300,000 barrel per day refinery in Mangalore. It has already leased half of the 1.5 MT Mangalore SPR, while the ?remaining capacity is ?leased to Abu ?Dhabi National Oil Co. of the UAE. During Indian Prime Minister Narendra Modi's visit to the UAE earlier this ?year, ADNOC announced plans to increase crude oil storage ?in ?India to up to 30 million barrels. ADNOC also announced that the UAE would explore potential crude storage at Fujairah as part of India's strategic reserve. India also plans to build 4 MT of strategic ?storage at Chandikhol in the eastern state of Odisha and a new 2.5 MT facility at Padur in southern India.

# Odisha Makes Aadhaar Mandatory for Vehicle Registration, Ownership Transfer



Bhubaneswar: The Odisha Transport Department has made Aadhaar authentication mandatory for new vehicle registrations and transfer of ownership, introducing a stricter verification mechanism to strengthen accountability and improve the traceability of vehicle owners in cases of accidents, crimes and other legal investigations. Under a revised Standard Operating Procedure (SOP), applicants seeking registration of new vehicles or transfer of ownership must furnish Aadhaar along with valid proof of address and other prescribed documents. Transport officials have been directed to conduct thorough verification of all submitted documents before processing any application.

According to the department, no application for vehicle registration or transfer of ownership will be approved without proper verification of the applicant's identity and residential address. The measure is aimed at preventing registrations using fake identities, forged documents or incorrect addresses. Officials said the new verification protocol would enable law enforcement agencies to identify and trace vehicle owners more efficiently during investigations involving road accidents, criminal offences and other violations. The department has also warned that vehicles found operating without mandatory documents, including valid registration and other statutory requirements, could face seizure and legal action under the provisions of the Motor Vehicles Act. Fresh instructions have been issued to all Regional Transport Offices (RTOs) and enforcement wings across the state to ensure strict implementation of the revised SOP. Officials handling registration and ownership transfer applications have been made responsible for verifying supporting documents at every stage, with accountability fixed for lapses in the approval process.

The directive comes as the transport department continues its enforcement drive against violations relating to vehicle fitness certificates, insurance coverage, permits and other statutory compliances. Officials said the strengthened verification system is expected to enhance transparency in vehicle registration, curb fraudulent practices and facilitate quicker identification of vehicle owners whenever required by enforcement agencies.

## తుని, గొల్లప్రోలు రైల్వే స్టేషన్లలో పలు ఎక్స్‌ప్రెస్ రైళ్ల హాల్టుల పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలి

**సౌత్ కోస్ట్ రైల్వే జియం కు లేఖ రాసిన కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్**



కాకినాడ సిటీ జూలై 10 జి ఎస్ బి వార్త : కాకినాడ పార్లమెంట్ పరిధిలోని తుని, గొల్లప్రోలు రైల్వే స్టేషన్లలో పలు ఎక్స్‌ప్రెస్ రైళ్ల హాల్టులను తక్షణమే పునరుద్ధరించాలని కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు ఆయన శుక్రవారం సౌత్ కోస్ట్ రైల్వే జనరల్ మేనేజర్‌ను లేఖ రాశారు. తుని, పరిసర ప్రాంతాల ప్రయాణికుల విజ్ఞప్తి మేరకు ఈ ఏడాది జనవరిలో విశాఖపట్నం--సికింద్రాబాద్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్, విశాఖపట్నం--లోక్‌మాన్య తిలక్ టెర్మినల్ (ముంబై) ఎల్‌టిటి సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, విశాఖపట్నం--న్యూఢిల్లీ ఏపీ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు తుని రైల్వే స్టేషన్‌లో ప్రయోగాత్మకంగా హాల్ట్ మంజూరు చేసినప్పటికీ, ఇప్పటి వరకు అమలు చేయలేదని రైల్వే జీఎం దృష్టికి తీసుకెళ్లారు. తుని ఏ-గ్రేడ్ రైల్వే స్టేషన్గా ఉండి, సంవత్సరానికి సుమారు రూ.20 కోట్ల ఆదాయం సమకూరుస్తోందని, తుని, పాయకరావుపేట, నర్సీపట్నం ప్రాంతాలతో పాటు వందకు పైగా గ్రామాల ప్రజలు ఈ స్టేషన్‌పై ఆధారపడుతున్నారని తెలిపారు. అదేవిధంగా హెటెరో, డెక్కన్ ఫైన్ కెమికల్స్, డివీస్ ల్యాబొరేటరీస్, ఆరోబిందో ఫార్మా వంటి పరిశ్రమల ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపారవేత్తలు, అలాగే ప్రముఖ పుణ్యక్షేత్రమైన తలుపులమ్మ తల్లి ఆలయానికి వచ్చే వేలాది మంది భక్తులకు ఈ హాల్టులు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఇప్పటికే ఆమోదం పొందిన హాల్టులను త్వరితగతన పునరుద్ధరించాలని కోరారు. అదేవిధంగా గొల్లప్రోలు రైల్వే స్టేషన్‌లో సింహాద్రి ఎక్స్‌ప్రెస్, బొకారో ఎక్స్‌ప్రెస్ హాల్టులను పునరుద్ధరించాలని, విజయవాడ--విశాఖపట్నం ప్యాసింజర్ రైలు సేవను తిరిగి ప్రారంభించాలని, ప్రయాణికుల డిమాండ్ మేరకు తిరుమల ఎక్స్‌ప్రెస్‌కు గొల్లప్రోలులో హాల్ట్ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ప్రస్తుతం గొల్లప్రోలు రైల్వే స్టేషన్‌లో జరుగుతున్న యార్డ్ రీమోడలింగ్ పనుల్లో అవసరమైన ప్లాట్‌ఫాం విస్తరణ పనులను కూడా చేర్చి పూర్తి చేయాలని, తద్వారా భవిష్యత్తులో ఎక్స్‌ప్రెస్ రైళ్ల హాల్టుల పునరుద్ధరణకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తన లేఖలో రైల్వే అధికారులను కోరారు.

## కాకినాడ ఐడియల్ ఇంజనీరింగ్ కాలేజీలో మెగా జాబ్ మేళా సక్సెస్




కాకినాడ సిటీ జూలై 10 జి ఎస్ బి వార్త : కాకినాడలోని ఐడియల్ ఇంజనీరింగ్ కాలేజీ వేదికగా శనివారం నిర్వహించిన మెగా జాబ్ మేళా విశేష స్పందనతో విజయవంతమైంది. పౌండర్లీ ఆర్గనైజేషన్ సీఈఓ రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో, ప్రముఖ బహుళజాతి సంస్థల హెచ్ఆర్ ప్రతినిధుల సహకారంతో, ఐడియల్ ఇంజనీరింగ్ కాలేజీ మేనేజింగ్ డైరెక్టర్ కె.ఎస్. వాసు సారథ్యంలో ఈ భారీ ఉపాధి కార్యక్రమం నిర్వహించారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా ప్రతిభ కలిగిన విద్యార్థులు, నిరుద్యోగ యువతకు నాణ్యమైన ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు. ఈ జాబ్ మేళాకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నలుమూలల నుంచి సుమారు 1,800 మంది నిరుద్యోగ యువతీ యువకులు హాజరయ్యారు. దేశీయ, అంతర్జాతీయ స్థాయికి చెందిన సుమారు 18 ప్రముఖ బహుళజాతి సంస్థల హెచ్ఆర్ ప్రతినిధులు పాల్గొని అభ్యర్థులకు ప్రత్యక్ష ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఫార్మసీ, కంప్యూటర్ సైన్స్, సమాచార సాంకేతికం, కృత్రిమ మేధస్సు, బ్యాంకింగ్, పరిపాలన తదితర విభాగాలకు చెందిన ఉద్యోగాల కోసం అభ్యర్థులను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా పౌండర్లీ ఆర్గనైజేషన్ సీఈఓ రంజిత్ కుమార్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాలతో పాటు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని ప్రతిభావంతులైన యువతకు కార్పొరేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఇలాంటి జాబ్ మేళాలను మరింత విస్తృతంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతిభకు తగిన అవకాశాలు అందించడమే తమ సంస్థ లక్ష్యమని పేర్కొన్నారు. ఐడియల్ ఇంజనీరింగ్ కాలేజీ మేనేజింగ్ డైరెక్టర్ కె.ఎస్. వాసు మాట్లాడుతూ, విద్యార్థులు విద్యతో పాటు ఉపాధిని కూడా సాధించాలనే సంకల్పంతో పరిశ్రమలు, ప్రముఖ సంస్థలతో అనుసంధానం చేస్తూ తరచూ ఉద్యోగ మేళాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. కళాశాల నుంచి చదువు పూర్తిచేసిన వారితో పాటు ఇతర కళాశాలల విద్యార్థులకు కూడా ఈ అవకాశాన్ని కల్పించడం ఆనందంగా ఉందన్నారు. ఇంటర్వ్యూలలో ఎంపికైన అభ్యర్థులకు అర్హతలు, ఉద్యోగ స్వరూపాన్ని బట్టి నెలకు రూ.15 వేల నుంచి రూ.60 వేల వరకు వేతనంతో పాటు ఇతర అలవెన్సులు కూడా అందనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వివిధ బహుళజాతి సంస్థల హెచ్ఆర్ ప్రతినిధులు, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అధికారులు జవాబుదారీతనంతో వ్యవహరించాలి

**కొత్తపేట ఎమ్మెల్యే బండారు**

రావులపాలెం/కొత్తపేట, జూలై 10 : ప్రజా దర్బార్ లో ప్రజలు సమర్పించే వినతుల పట్ల అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శించకుండా ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించేలా జవాబుదారీతనంతో వ్యవహరించాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు శుక్రవారం వాడపాలెం ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే ప్రజా దర్బార్ నిర్వహించారు

గ్రామాల్లో నెలకొన్న వివిధ సమస్యలు రెవెన్యూ సమస్యలు తదితర అంశాలకు సంబంధించిన వినతులను ప్రజల నుంచి స్వీకరించారు మొత్తం ప్రజల నుంచి 16 వినతులు స్వీకరించారు పలు సమస్యలను అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి పరిష్కరించారు మిగిలిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు




## ఇసుక పల్లిలో బాలల చట్టాలపై అవగాహన.



యు కొత్తపల్లి జూలై 10(జి ఎస్ బి వార్త )కొత్తపల్లి మండలం ఇసుకపల్లి ఎంపీయు పి ప్రభుత్వ పాఠశాల లో మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ సి.హెచ్ లక్ష్మి ఆదేశాల మేరకు పిఠాపురం ప్రాజెక్ట్ సిడిపిఓ మోకా శ్రీకళ ఆధ్వర్యంలో బాలబాలికలకు బాలల చట్టాలపై జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ బి దుర్గారాణి అవగాహన కలిపించారు ఈ సందర్భంగా జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ దుర్గారాణి మాట్లాడుతూ బాలికలకు బాలల హక్కులు. జీవించే హక్కు.రక్షణ పొందే హక్కు,అభివృద్ధి చెందే హక్కు, పాల్గొనే హక్కు తెలియజేశారు. లైంగిక వేధింపులు, మంచి స్పర్శ చెడు స్పర్శ, బాలల సంబంధిత చట్టాలు, తెలిపి అత్యవసర పరిస్థితుల్లో బాలల హెల్ప్ లైన్ 1098 కి కాల్ చేయాలని చైల్డ్ హెల్ప్ లైన్ 1098 పని తీరు గురించి తెలిపి ఈ నెంబర్ కు సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అని తెలిపారు. అదేవిధంగా అమ్మాయికి 18 సంవత్సరాలు అబ్బాయికి 21 సంవత్సరాలు నిండకుండా వివాహ చేసినట్లు అయితే బాల్య వివాహం నిర్మూలన చట్టం ప్రకారం 2 సంవత్సరాల జైలు శిక్ష 1 లక్ష రూపాయల జరిమానా విధించే అవకాశం ఉంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## గొల్లలమామిడాడలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అత్యవసర సమావేశం



కాకినాడ సిటీ జూలై 10 జి ఎస్ బి వార్త :అనపర్తి నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదేశాల మేరకు గొల్లలమామిడాడలో పార్టీ అత్యవసర సమావేశం నిర్వహించారు. గ్రామ కన్వీనర్ మేడపాటి తాతారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై నాయకులు సుదీర్ఘంగా చర్చించారు. అలాగే త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలు, ప్రణాళికలపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. గ్రామ స్థాయిలో పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ ఐక్యంగా కృషి చేయాలని ఈ సమావేశంలో పిలుపునిచ్చారు.

## సురక్షలో నేతన్నలకు ఉచిత వైద్య శిబిరం




యుకొత్తపల్లి జూలై 10(జి ఎస్ బి వార్త ) ఆంధ్రప్రదేశ్ హస్తకళా ప్రదర్శన సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేనేత కార్మికులకు ఇచ్చిన హామీ మేరకు, శుక్రవారం కొత్తపల్లి మండలంలోని చేనేత కార్మికుల కోసం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప్పాడ కొత్తపల్లి మండల జనసేన పార్టీ ఇన్‌చార్జ్ శ్రీ రావు అక్షయ్, జనసేన సీనియర్ నాయకులు సరక్ష అధినేత జ్యోతుల శ్రీనివాస్, మండలంలోని గ్రామ ఇన్‌చార్జ్‌లు, జనసైనికులు, వీర మహిళలు, చేనేత కార్మికులు మరియు పలువురు నాయకులు

## ఎమ్మెల్యే చే ఇంటింటికీ తెలుగుదేశం ర్యాలీ...

సామర్లకోట, జూలై 10, జి ఎస్ బి వార్త : ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో సాధించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు తెలుగుదేశం పార్టీ చేపట్టిన 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమంలో పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప పాల్గొన్నారు. శుక్రవారం సాయంత్రం సామర్లకోట పట్టణం 10, 11 వార్డుల్లో నిర్వహించిన సైకిల్ ర్యాలీలో ఆయనతో పాటు కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు నిమ్మకాయల రంగనాగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రభుత్వం చేపట్టిన పలు ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ర్యాలీ సందర్భంగా పలువురు మహిళలు టిడిపి నాయకుడు నిమ్మకాయల రంగనాగ్‌కు హారతులు ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బడుగు శ్రీకాంత్, అడబాల కుమారస్వామి, కంటే జగదీష్ మోహన్, యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్, నూనె రామారావు, ముసిరెడ్డి శ్రీరాములు, బలుసు వాసు, నిమ్మకాయల కిరణ్, అందుగుల జార్జి చక్రవర్తి, గోల్తి సత్యనారాయణ, వాడపర్తి వీరభద్రరావు, మహంకాళి వెంకట గణేష్, కురుకూరి సోమేశ్వరరావు, పిల్లాడి సత్యవతి, బొందల రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## నేత కార్మికుల కై ప్రత్యేక వైద్య శిబిరం



యు కొత్తపల్లి జూలై 10(జి ఎస్ బివార్త )ఆంధ్రప్రదేశ్ హస్తకళా మహోత్సవం--2026 సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇచ్చిన హామీ మేరకు, పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (పడ) సమన్వయంతో కొత్తపల్లి సురక్ష ప్యాలెస్ లో కొత్తపల్లి మండలానికి చెందిన నేత కార్మికుల కోసం నిర్వహించిన ప్రత్యేక వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది. ఈ వైద్య శిబిరంలో మొత్తం 278 మంది నేత కార్మికులు మరియు వారి కుటుంబ సభ్యులు వైద్య సేవలను పొందారు. శిబిరంలో 11 రకాల ప్రయోగశాల పరీక్షలు నిర్వహించారు వాటిలో డెంగ్యూ, మలేరియా, ఫైలేరియా, హెచ్ఐవీ,హెచ్‌బీఎస్ఏజీ, వీడీఆర్ఎల్,హిమోగ్లోబిన్ రక్తంలో చక్కెర పరీక్ష, కఫ పరీక్ష తదితర పరీక్షలు నిర్వహించారు. అలాగే స్త్రీ రోగ నిపుణులు చిన్నపిల్లల వైద్య నిపుణులు,దంత వైద్య నిపుణులు, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ మరియు ఫిజియోథెరపీ విభాగాలకు చెందిన నిపుణులైన వైద్యులు సేవలందించి అవసరమైన చికిత్సలు, వైద్య సలహాలు అందించారు. శిబిరంలో ఈసీజీ,ఎక్స్‌రే, పరీక్షలు కూడా నిర్వహించారు. అదేవిధంగా కిరణ్ ఐ హాస్పిటల్స్ సహకారంతో ప్రత్యేక నేత్ర వైద్య శిబిరం నిర్వహించి కంటి పరీక్షలు చేపట్టి అవసరమైన వారికి వైద్య సూచనలు చేసారు ఈ వైద్య శిబిరం ద్వారా నేత కార్మికులకు సమగ్ర వైద్య సేవలు అందించడం పట్ల అధికారులు సంతృప్తి వ్యక్తం చేస్తూ, గౌరవ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇచ్చిన హామీని అమలు చేయడంలో ఇది మరో ముఖ్యమైన ముందడుగుగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో పడ అధికారులు జనసైనికులు పాల్గొన్నారు

## జంబు పట్నం గ్రామంలో మంచినీటి కొరత..



కోరుకొండ జూలై 10 (జిఎస్ బి వార్త) : కోరుకొండ మండలం జంబు పట్నం గ్రామంలో మంచినీటి కొరత తీవ్రంగా ఉంది .ఈ విషయం తెలిసినటువంటి ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ జనసేన పార్టీ నాయకులు అడపా శ్రీనివాస్, ఎంపీడీవో బత్తిన అశోక్ కుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ తదితరులను జంబు పట్నం గ్రామం పంపించారు. ఈ సందర్భంగా జనసేన నాయకుడు అడపా శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామంలో కొంతకాలం నుండి మంచినీటి సమస్య ఉన్నట్లుగా గ్రామస్తులు చెబుతున్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే బలరామకృష్ణ అధికారులను, తమను పరిస్థితిని చూసి రమ్మని పంపించారని గ్రామంలో ఉన్నటువంటి మంచినీటి సమస్యను పరిష్కరించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరుగుతుంది అన్నారు. ప్రస్తుతం రోడ్డు కింద ఉన్నటువంటి గేట్ వాల్లను వెలుగు తీసి నీటి సమస్య లేకుండా చేయడానికి అధికారులు ప్రయత్నం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జనసేన జంబుపట్నం నాయకుడు వెంకటేష్ జనసైనికులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అయిదు గంటల్లోనే మరణ ధ్రువీకరణ పత్రం జారీ...



సామర్లకోట, జూలై 10, జి ఎస్ బి వార్త : సామర్లకోట మున్సిపాలిటీ చేపట్టిన నూతన తక్షణ సేవల విధానం లో భాగంగా మరణించిన 5 గంటల లోపే మరణం ధ్రువీకరణ పత్రాన్ని అధికారులు కుటుంబానికి అందజేసి వేగవంతమైన మున్సిపల్ సేవలను అధికారులు నిరూపించుకున్నారు. జనన, మరణ ధ్రువీకరణల సేవలు ఎలాంటి ఆలస్యం లేకుండా అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఎన్ కనకారావు తెలిపారు. శుక్రవారం స్థానిక గోలి వారి వీధికి చెందిన గోలి సీతారామ చౌదరి మాతృమూర్తి గోలి సీతారామలక్ష్మి శుక్రవారం మృతిచెందగా, విషయం తెలిసిన వెంటనే కమిషనర్ ఆదేశాల మేరకు జనన-మరణ విభాగ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ పూర్తి చేశారు. అనంతరం మరణించిన ఐదు గంటల వ్యవధిలోనే సివిల్ రిజిస్ట్రేషన్ సిస్టమ్ (సీఆర్ఎస్) పోర్టల్‌లో నమోదు చేసి, పార్థివదేహం ఇంటివద్ద ఉండగానే కుటుంబ సభ్యులకు మరణ ధృవీకరణ పత్రాన్ని అందజేశారు. అలాగే ఇటీవల డా. సి.ఎస్. రత్నరాజు ఆసుపత్రిలో జన్మించిన ఇద్దరు శిశువుల వివరాలను కూడా అదే రోజు సీఆర్ఎస్ పోర్టల్‌లో నమోదు చేసి, తల్లిదండ్రులకు ఆసుపత్రిలోనే జనన ధృవీకరణ పత్రాలు అందజేశారు. ప్రజలకు జనన, మరణ ధృవీకరణ పత్రాలను సకాలంలో, సులభంగా అందించాలనే లక్ష్యంతో ఈ నూతన తక్షణ సేవల విధానాన్ని అమలు చేస్తున్నామని కమిషనర్ కనకారావు తెలిపారు. ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# మై భారత్ పోర్టల్‌లో ప్రతి యువతీ, యువకుడు నమోదు చేసుకునేలా ప్రత్యేక చర్యలు..


**- జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్**



కాకినాడ, (జిఎస్ బి వార్త ) : యువత సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని భారత ప్రభుత్వం,యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన 'మై భారత్' పోర్టల్‌లో జిల్లాలోని ప్రతి యువతీ,యువకుడు తప్పనిసరిగా నమోదు చేసుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. శుక్రవారం కాకినాడ కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా యువజన కార్యక్రమాల సలహా కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లాలో చేపట్టబోయే భవిష్యత్ యువజన కార్యక్రమాలు, సామాజిక సేవా కార్యక్రమాలు నైపుణ్యాభివృద్ధి శిక్షణల నిర్వహణపై కమిటీ సభ్యులతో జిల్లా కలెక్టర్ విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. యువతలో నాయకత్వ లక్షణాలు,సామాజిక బాధ్యత, స్వచ్ఛంద సేవా దృక్పథం మరియు జాతీయ అభివృద్ధిలో భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు 'మై భారత్' వేదిక ఒక అద్భుతమైన అవకాశమనన్నారు. జూలై 01 నుంచి ఆగస్టు 15 వరకు నిర్వహించనున్న ప్రత్యేక క్యాంపు ద్వారా ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియను 'యువశక్తి – దేశ్ కి శక్తి' నినాదంతో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలో 25 వేల మంది యువతీ యువకులను రిజిస్ట్రేషన్ చేయించడమే లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ వేదిక ద్వారా అందుబాటులో ఉన్న నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, శిక్షణలు,వివిధ జాతీయ స్థాయి సేవా అవకాశాలను ప్రతి యువత కు చేరవేయడంలో అన్ని ప్రభుత్వ శాఖలు, విద్యా సంస్థలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కాకినాడ పరిధిలోని అన్ని కళాశాలలు,విద్యాసంస్థలు మరియు యువజన సంఘాల ద్వారా విస్తృత స్థాయిలో మై భారత్ పోర్టల్ లో నమోదు కార్యక్రమాలు నిర్వహించాలని,అర్హులైన ప్రతి యువతీ, యువకుడు ఈ పోర్టల్‌లో భాగస్వాములు అయ్యేలా చూడాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా యువజన అధికారి తిర్రి గోపి, 'మై భారత్' పోర్టల్ యొక్క ప్రాముఖ్యత మరియు అందులో నమోదు చేసుకునే ప్రక్రియపై సమగ్ర వివరణ ఇచ్చారు. పోర్టల్ ద్వారా యువతకు లభించే అవకాశాలు,డిజిటల్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ తదితర అంశాలను అందరికీ తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్.. మై భారత్ పోర్టల్ గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధి అధికారి జి.శ్రీనివాసరావు,పరిశ్రమల శాఖ డీఎం.సీహెచ్.గణపతి, సెట్రాజ్ సీఈవో కాశీ విశ్వేశ్వర రావు,ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ డీఐఈవో జె.రాంబాబు,పాఠశాల విద్యా, ఎన్.సీ.సీ,ఆంధ్ర పాలిటెక్నిక్, టెక్నికల్ ఎడ్యుకేషన్ వివిధ శాఖల అధికారులు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సనాతన ధర్మ ప్రచారానికి కంకణ బద్దులు కావాలి...!

**29వ వార్షిక వేదసభలో ఘనపాటీలు**



సామర్లకోట, జూలై 10, జి ఎస్ బి వార్త : సనాతన ధర్మం విలువలు ప్రజలందరకు అర్థమయ్యేలా విస్తృత ప్రచారానికి ఆస్తికులంతా కంకణబద్దులు కావాలని సాధ్యాయరత్న ఆమ్నయ వాచాష్పత్తి బ్రహ్మశ్రీ గుళ్ళపల్లి సీతారామ చంద్ర ఘనాపాటీ, పలువురు ఘనపాటీలు ఉద్బోధించారు. సామర్లకోట పట్టణంలోని ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో చంద్రాభట్ల గౌరీపతి శాస్త్రి స్మారక వేద శాస్త్ర పరిషత్ 29వ వార్షిక వేద సభ శుక్రవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. చంద్రభట్ల చింతామణి గణపతి శాస్త్రి సోదరులు అయిన చంద్రభట్ల పతాంజలి శాస్త్రి ఆధ్వర్యంలో నిర్వహించిన వేదసభ కు రాష్ట్రపతి అవార్డు గ్రహీత, మహోపాధ్యాయ బ్రహ్మశ్రీ విశ్వనాథ గోపాలకృష్ణ శాస్త్రి అధ్యక్షత వహించారు. వేదసభలో ముఖ్య అతిథి బ్రహ్మశ్రీ గుళ్లమళ్ళ సీతారామచంద్రఘనాపాఠి మాట్లాడుతూ పాశ్చాత్తా సంస్కృతి విస్తరిస్తున్న నేపథ్యంలో సనాతన ధర్మ ప్రాముఖ్యతను ప్రజలకు వివరించడం ద్వారా ధర్మాన్ని కాపాడాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. సనాతన ధర్మ పరిరక్షణకు పూర్వీకులైన పెద్దలు చూపిన మార్గాల్లో పయనిస్తూ వారి ఆశయాలను నెరవేర్చాలన్నారు. వేద సభ నిర్వహకులు పతంజలి శాస్త్రి మాట్లాడుతూ జేష్ట బహుళ ఏకాదశి రోజైన ఈ రోజు తన సోదరుడు గణపతి శాస్త్రి 81వ జన్మదిన జ్ఞాపకం చేసుకుంటూ గత 29 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న వేద పరిషత్ సభను పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నారు చెప్పారు. భారతీయ సనాతన ధర్మానికి వేద శాస్త్ర పరిరక్షణమే ప్రధానము అని, దానికి మార్గదర్శనం చేసిన కంచి పరమాచార్యుల ఆశయాన్ని అనుసరించి ఆయన శిష్యులైన తన సోదరులు, తన తండ్రి గౌరీ ప్రతి శాస్త్రీయ పుణ్య తిథులను పురస్కరించుకొని ఈ వ్యాధి సభను నిర్వహిస్తున్నాడు చెప్పారు. ఈ సందర్భంగా లోక కళ్యాణార్థం వేద ఘోష నిర్వహించి, వేద స్వస్తి కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం ఉభయగోదావరి, కృష్ణా జిల్లాల నుంచి విచ్చేసి పాల్గొన్న ఘనాపాటీలు, క్రమాపాటీలు, ఆస్తిక మహాజనులకు పతాంజలి శాస్త్రి పండిత సత్కార కార్యక్రమాన్ని జరిపించారు. ఈ వేద సభలో బ్రహ్మశ్రీ మహంకాళి వెంకటరమణ ఘనాపాటి, వేద గురువులు ధన్వంతరి, బ్రహ్మశ్రీ దువ్వూరి శ్రీరామ శర్మ, బ్రహ్మశ్రీ ఉప్పులూరి సత్యనారాయణ అవధాని, హర్ష ఘనపాటి, పెద్ద సంఖ్యలో పండితులు పాల్గొన్నారు.

## కాకినాడ రాష్ట్ర మత్స్య సాంకేతిక పరిజ్ఞాన సంస్థలో ఘనంగా జాతీయ మత్స్య రైతు దినోత్సవం..



కాకినాడ, (జిఎస్ బి వార్త ) : జాతీయ మత్స్య రైతు దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం కాకినాడ రాష్ట్ర మత్స్య సాంకేతిక పరిజ్ఞాన సంస్థ ఎస్ ఐ ఎఫ్ టి నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్, ప్రిన్సిపల్ ఎస్ఐఎఫ్టీ కాకినాడ, డాక్టర్. ఎస్. అంజలి, జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీ. వి .కృష్ణారావు ఆఫ్కాఫ్ వైస్ చైర్మన్, .బలసాడి రంగారావు ,ౠాౠాణాౠ డైరెక్టర్ కొండ బాబు హాజరయ్యారు.

జిల్లా మత్స్యశాఖ అధికారి వి. కృష్ణ రావు మాట్లాడుతూ జాతీయ మత్స్య రైతు దినోత్సవం జరుపుకోవడానికి గల ముఖ్య కారణాలను తెలిపారు. ప్రేరేపిత ప్రజననము యొక్క ప్రయోగాలను వివరించి దేశంలో ఆహార భద్రత పెంపొందించడానికి ప్రోటీన్ అవసరతలను పెంపొందించడానికి చేపలను విరివిగా ఉత్పత్తి చేసే సాంకేతిక పద్ధతులను అభివృద్ధి పరిచిన శ్రీ డాక్టర్ హీరాలాల్ చౌదరి గారి సేవలను కొనియాడుచూ జాతీయ మత్స్య దినోత్సవం గల కారణాలను తెలిపారు. అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్ మరియు ప్రిన్సిపల్ ఎస్ ఐ ఎఫ్ టి, డాక్టర్.ఎస్.అంజలి గారు మాట్లాడుతూ రాష్ట్రంలో మత్స్యశాఖ అమలు చేయుచున్న వివిధ పథకాలను సద్వినియోగపరుచుకుని ఆక్వా రైతులు మత్స్యకారులు ఆర్థిక ప్రకృతిని సాధించాలని తద్వారా దేశంలో మన రాష్ట్ర సుస్థిర ఆర్థిక అభివృద్ధికి మన రాష్ట్రంలో మత్స్యశాఖ ద్వారా జరుగుతున్న కృషిని వివరించారు. అదేవిధంగా జాతీయ మత్స్య రైతు దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను ప్రేరేపిత ప్రజమనము ద్వారా డాక్టర్ హీరాలాల్ చౌదరి గారు అల్కొని వంటి శాస్త్రవేత్తలు యొక్క కృషిని కొనియాడారు. ఆఫ్కాఫ్ వైస్ చైర్మన్ శ్రీ బలసాడి రంగారావు గారు మాట్లాడుతూ కో–ఆపరేటివ్ సొసైటీస్ ద్వారా రాష్ట్రంలో ఎన్సీడీసీ పథకాల ద్వారా మత్స్య సహకార సంఘాల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని తెలియజేస్తూ రాష్ట్రంలోని మత్స్య రంగానికి కృషి చేయుచున్న ఆక్వా రైతులు, కోపరేటివ్ సొసైటీ సభ్యులు చేస్తున్న కృషిని కొనియాడారు.

అప్సడ డైరెక్టర్ శ్రీ కొండ బాబు గారు మాట్లాడుతూ రాష్ట్రంలో మత్స్య రంగానికి చేస్తున్న కృషిని కొనియాడారు. ఆక్వా రైతులకు సొసైటీ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. మరియు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను అందిపుచ్చుకుని మరింత ఆర్థిక అభివృద్ధి సాధించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లాలో మత్స్య రంగములో అందించిన సేవలకు గాను ఆక్వా రైతులను, సహకారసంఘ సభ్యులను సన్మానించి సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నుంచి మత్స్య సహకార సంఘాల సభ్యులు, ప్రెసిడెంట్, సెక్రటరీ లు , మత్స్యకార పెద్దలు ,ఆక్వా రైతులు, కాకినాడ మత్స్యశాఖ సహాయ సంచాలకులు డాక్టర్. జి. గోపి , తాళ్ళరేవు మత్స్య శాఖ సహాయ సంచాలకులు శ్రీమతి వి అనురాధ, మత్స్య శాఖ అభివృద్ధి అధికారి ఉమా మహేష్ గారు మత్స్యశాఖ సహాయ తనిఖీ అధికారి కే . మధుబాబు , రాజేంద్ర ప్రసాద్ మరియు మత్స్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## "ఆల్మైటీ జెనెసిస్ క్యాపిటల్ మేనేజ్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్" సంస్థ పేరుతో అధిక లాభాల ఆశ చూపి 3,709మంది నుండి 99.60 కోట్లు వసూలు




కాకినాడ నగరంలోని జిల్లా క్రీడా మైదానం ఎదురుగా ఉన్న కేఆర్కే ప్లాజాలో ఆల్మైటీ జెనెసిస్ క్యాపిటల్ మేనేజ్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ (ఆల్మైటీ జనసిస్ కాపిటల్ మానేజ్మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ ) పేరుతో కార్యాలయం నిర్వహిస్తూ, స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టిస్తామని, ప్రతి నెల స్థిరమైన లాభాలు అందిస్తామని ప్రజలను నమ్మబలికి, 2023 జూలై నెల నుండి భారీ మొత్తంలో పెట్టుబడులు సేకరించినట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు, సర్పవరం పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నెం.221/2026, భారతీయ న్యాయ సంహిత (దీచీూ) సెక్షన్లు 318(4), 316(2), 316(5), 61(2), 339, 351(2) మరియు డిపాజిటర్ల ఆర్థిక సంస్థల పరిరక్షణ చట్టం--1999లోని సెక్షన్--5 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగింది.

కాకినాడ జిల్లా ఎస్పీ జి. బింధు మాధవ్, అదనపు ఎస్పీ (అడ్మిన్) డా. ఎం. కిశోర్ కుమార్, పర్యవేక్షణలో, సర్పవరం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శశ్రీ సి.హెచ్. ప్రకాష్, సబ్ ఇన్‌స్పెక్టర్లు ఎం. యేసుబాబు, జి. రాజ నరేంద్ర,సర్పవరం పోలీసు సిబ్బందితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి వేగవంతంగా దర్యాప్తు నిర్వహించారు. దర్యాప్తులో భాగంగా ఇద్దరు నిందితులను అరెస్టు చేసి, వారి వద్ద నుండి ఆరు ల్యాప్‌టాప్‌లు, నాలుగు సెల్‌ఫోన్లు, ఒక కారు, బాండ్లు మరియు కేసుకు సంబంధించిన ఇతర పత్రాలను స్వాధీనం చేసుకున్నారు.

అరెస్టు చేసిన నిందితులు

ఏ–1: పులుగు మోజేష్, వలసపాకల గ్రామం, కాకినాడ -- మేనేజింగ్ డైరెక్టర్, ఆల్మైటీ జెనెసిస్ క్యాపిటల్ మేనేజ్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్.

ఏ–2: సంధనా లలిత అంబిక, గాంధీనగర్, కాకినాడ -- డైరెక్టర్, ఆల్మైటీ జెనెసిస్ క్యాపిటల్ మేనేజ్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్.

దర్యాప్తులో సేకరించిన వివరాలు

మొత్తం పెట్టుబడుల సంఖ్య : 7,342

30–06–2026 నాటికి ముగిసిన పెట్టుబడుల సంఖ్య : 3,709

30–06–2026 నాటికి కొనసాగుతున్న పెట్టుబడుల సంఖ్య : 3,633

మొత్తం పెట్టుబడి మొత్తం : రూ.98,66,92,943/-

కొనసాగుతున్న పెట్టుబడుల మొత్తం : రూ.53,87,72,943/-


30–06–2026 నాటికి లాభాలతో కలిపి చెల్లించిన మొత్తం : రూ.16,13,66,096/-

30–06–2026 నాటికి లాభాలతో కలిపి ఇంకా చెల్లించవలసిన మొత్తం : రూ.37,74,06,847/- (పై వివరాలను కాకినాడ జిల్లా అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) డాక్టర్ మహంతి కిషోర్ కుమార్ తెలిపారు. అనంతరం నిందితులను స్పెషల్ మొబైల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు, కాకినాడ న్యాయస్థానం ఎదుట హాజరుపరచారు.

## నూతనంగా చేరిన అధ్యాపకులకు అభినందనలు

**ప్రిన్సిపాల్ డా. విన్నా నరసింహ స్వామి**

అమలాపురం (జిఎస్ బి వార్త) : ప్రభుత్వ డిగ్రీ కళాశాల అమలాపురం నకు నూతనంగా నలుగురు రెగ్యులర్ అధ్యాపకులు మరియు ఇద్దరు రెగ్యులర్ నాన్ టీచింగ్ సిబ్బంది శుక్రవారశీ జాయిన్ అయ్యారని ప్రిన్సిపాల్ డా వి నరసింహ స్వామి తెలిపారు. వాడ్రేవు వెంకట కృష్ణ మూర్తి గారు మాథమాటిక్స్, డా. పాము చంద్రబోస్ గారు కామర్స్, శ్రీమతి సిహెచ్. నాగరాణి గారు ఇంగ్లీష్, శ్రీమతి పి. శైలజ గారు తెలుగు సబ్జెక్టు లకు వివిధ కళాశాలల నుండి వచ్చారని ప్రిన్సిపాల్ తెలిపారు. మరో ఇద్దరు కంప్యూటర్ అప్లికేషన్స్ మరియు కంప్యూటర్ సైన్స్ సబ్జెక్టు లకు రెగ్యులర్ అధ్యాపకులు వారం రోజుల్లో రానున్నారని ప్రిన్సిపాల్ తెలిపారు. ప్రస్తుతం ఇప్పటికే పనిచేస్తున్న అధ్యాపకులు, నూతనంగా విచ్చేసిన అధ్యాపకులు అందరు సమన్వయం తో కళాశాల అభివృద్ధికి కృషి చేయాలని, ఈ సందర్భంగా నూతనంగా అధ్యాపక పోస్టులు శాంక్షన్ కొరకు కృషి చేసిన స్థానిక శాసన సభ్యులు అయితా బత్తుల ఆనందరావు గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కొత్తపేట ప్రభుత్వ డిగ్రీ ఐ డి కళాశాల ప్రిన్సిపాల్ డా. కే. పెద్ది రాజు, డా. బాల స్వామి, డా. కరుణశ్రీ, త్రిమూర్తులు, శేఖర్, మురళీకృష్ణ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## జలజీవన్ మిషన్ పనులను వేగవంతం చేయాలి:

**జిల్లా జాయింట్ కలెక్టర్ వైఖోం నైదియా దేవి**



అమలాపురం జూలై 10(జిఎస్ బి వార్త) : రూ. 1,650 కోట్లతో గోదావరి సెంట్రల్ డెల్టా వాటర్ గ్రిడ్ పథకం నిర్మాణ పనులు నిర్దేశిత గడువు ఏప్రిల్ 2027 నాటికి జిల్లా వ్యాప్తంగా సంపూర్ణంగా త్రాగునీటి సరఫరా చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ వైఖోశీ నైదియాదేవి సంబంధిత శాఖల ఇంజనీర్లు ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన జల జీవన్ మిషన్ కింద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వ్యాప్తంగా పైప్ లైన్ ద్వారా సురక్షిత త్రాగునీరు ప్రతిపాదించిన వాటర్ గ్రిడ్ పథక నిర్మాణ పనులు?ఇప్పటివరకు 25 శాతం పనులు పూర్తి అయ్యాయన్నారు. ఆమె పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వాటర్ గ్రిడ్ నిర్మాణ పనుల స్థితిగతులను సంబంధిత మెగా ఇంజనీరింగ్ ఇంజనీర్లను అడిగి తెలుసుకున్నారు. ఆర్డబ్ల్యూఎస్, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, జలవనరుల శాఖలు ఇంజనీర్లు పైప్ లైన్ ఏర్పాటులో రోడ్లు వెంబడి కాలువలలో పైప్లైన్ ఏర్పాట్లు పూర్తిగా సహకరించాలని కోరారు. అదేవిధంగా రోడ్డు కటింగ్ లు వంటి అంశాలను పునరుద్ధరణ పనులు వెంటనే చేపట్టి రాకపోకలకు అంతరాయం లేకుండా చూడాలని సూచించారు. వివిధ రకాల అనుమతులు ఎప్పటికప్పుడు తీసుకుని నిర్మాణ పనులను నిర్దేశిత గడువు లోపల పూర్తి చేయాల న్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వ్యాప్తంగా జలజీవన్ మిషన్ కింద ప్రతి ఇంటికీ పైప్‌లైన్ ద్వారా సురక్షిత త్రాగునీరు సరఫరా చేసేందుకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రూ. 1,650 కోట్ల గోదావరి సెంట్రల్ డెల్టా వాటర్ గ్రిడ్' పథకం నిర్మాణ పనులను మరింత వేగవంతం చేయాలని వైఖోం నైదియా దేవి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ మెగా త్రాగు నీటి ప్రాజెక్టు ద్వారా జిల్లాలోని ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికీ పైప్‌లైన్ల ద్వారా స్వచ్ఛమైన త్రాగు నీరు అందుతుందని తెలిపారు. కాలువలు, ప్రధాన రహదారుల వెంబడి పైప్‌లైన్లు ఏర్పాటు చేసే ప్రక్రియలో వివిధ శాఖల మధ్య సమన్వయం చాలా అవసరమని స్పష్టం చేశారు. ఆయా శాఖల నుంచి రావలసిన అనుమతుల ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి, ఎక్కడా పనులకు ఆటంకం కలగకుండా చూడాలని ఆదేశించారు. రాబోయే కాలంలో పనుల వేగాన్ని రెట్టింపు చేయాలని కాంట్రాక్ట్ సంస్థలను, పర్యవేక్షక అధికారులను ఆదేశించారు. ఏప్రిల్ 2027 నాటికి ప్రాజెక్టును పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకువచ్చి, జిల్లా వ్యాప్తంగా సంపూర్ణంగా త్రాగు నీటిని సరఫరా చేయడమే లక్ష్యంగా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని సూచించారు. క్షేత్రస్థాయి లో ఎదురవుతున్న సాంకేతిక, పరిపాలనా పరమైన సమస్యలను అప్పటికప్పుడు పరిష్కరించుకుంటూ పనులను పరుగులు పెట్టించాలని అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే మొత్తం 27 క్లస్టర్లు లతో జిల్లావ్యాప్తంగా సురక్షిత త్రాగునీరు సరఫరా అవుతుందన్నారు. పెండింగ్ లో ఉన్న మేజర్ అనుమతులను వెంటనే పొందాలని ఆదేశించారు?. ఈ సమీక్షా సమావేశంలో ఆర్డ బ్ల్యూఎస్ ఎస్సీ ఏవీఎస్ రాజన్, డి ఈ పద్మనాభం, రవీంద్ర, పంచాయతీరాజ్ ఎస్సీ పి రామకృష్ణారెడ్డి, జల వనరుల శాఖ కార్య నిర్వాహక ఇంజనీర్ కె వెంకటేశ్వరరావు, మెగా ఇంజనీరింగ్ కంపెనీ ప్రతినిధులు ఆయా శాఖల ఈఈలు, డీఈలు, ఇతర ఉన్నతాధికారులు మరి యు ప్రాజెక్టు నిర్వహణ ప్రతినిధులు పాల్గొన్నారు.

## నేడు జాతీయ లోక్ అదాలత్

రాజమహేంద్రవరం (జిఎస్ బి వార్త) : ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో 43 బెంచీలు, రాజమహేంద్రవరం జిల్లా కోర్టు పరిధిలో 9 బెంచీలు నేడు (జూలై 11) రెండవ శనివారం సందర్భంగా జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు రాజమహేంద్రవరం ఇంచార్జి జిల్లా ప్రధాన న్యాయమూర్తి, డి ఎల్ ఎస్ ఏ ఛైర్మన్ ఎల్. వెంకటేశ్వర రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా వ్యాప్తంగా మొత్తం 43 లోక్ అదాలత్ బెంచీలు ఏర్పాటు చేయగా, రాజమహేంద్రవరం జిల్లా కోర్టు పరిధిలో 9 బెంచీలు ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. ఈ జాతీయ లోక్ అదాలత్ ద్వారా రాజీకి అనుకూలమైన సివిల్, మోటారు ప్రమాద పరిహారం, బ్యాంకు రుణాలు, చెక్ బౌన్స్, కుటుంబ వివాదాలు, కార్మిక, విద్యుత్, నీటి బిల్లులు, టెలిఫోన్ బకాయిలు తదితర కేసులను పరస్పర అంగీకారంతో వేగంగా పరిష్కరించే అవకాశం ఉందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ కేసులను రాజీ మార్గంలో పరిష్కరించుకోవాలని ఇంచార్జి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎల్. వెంకటేశ్వర రావు విజ్ఞప్తి చేశారు.

## ప్రజలతో బాధ్యతగా మెలగండి

**అంగన్వాడీలకు నియామక పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే ధివ్య**



తొండంగి, (జి యస్ బి వార్త), జులై – 10.: నూతనంగా బాధ్యతలు చేపట్టిన అంగన్వాడీలు ప్రజలతో గౌరవంగా మెలగాలని, ప్రతీ ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని తుని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ యనమల ధివ్య సూచించారు. అలాగే మాతా శిశు సంక్షేమం కోసం ఐసీడీఎస్ ద్వారా ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందని ప్రభుత్వ లక్ష్య సాధనకు, అంగన్వాడీ కార్యకర్తలు ప్రభుత్వానికి వెన్నెముఖలా పని చేయాలని యనమల దివ్య కోరారు. ఐసీడీఎస్ సీడీపీవో అధ్యక్షతన తేటగుంట క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి ప్రభుత్వ విఫ్ యనమల దివ్య ముఖ్య అతిథిగా విచ్చేసారు. కొత్తగా ఎంపికయిన అంగన్వాడీ వర్కర్స్ ,హెల్పర్స్ కు నియామక పత్రాలు అందజేసిన ఆమె అంగన్వాడీ కేంద్రాల వర్కర్స్ కు ఇండెక్షన్ స్టౌవ్ లు,కుక్కర్లు అందజేసారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మాతా శిశు సంక్షేమం కోసం ప్రభుత్వం అందించే పౌష్ఠికాహారం సక్రమంగా పంపిణీ చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో తొండంగి మండల టీడీపీ అధ్యక్షుడు చొక్కా అప్పారావు టీడీపీ సొసైటీ అధ్యక్షుడు పోలిశెట్టి రామలింగేశ్వర రావు,అప్పన రమేష్,బోడాల జమీలు,అరిగెల నర్సింహమూర్తి,తమరాన వరలక్ష్మీ, కోడా వెంకట రమణ, చొక్కా జగన్నాథం,యజ్జల రమణచోడిశెట్టి శేషగిరి,దొంగబాబు, తుమ్మలపల్లి నాని తదితరులు పాల్గొన్నారు

Printed&published by on behalf (owner) Editor : GUNIPE SOBHAN BABU , Divya Publications, 4-160, DIWAN THOTA, PENUGUDURU, KAKINADA, ANDHRA PRADESH - 533016. printed at Rainbow printers ,6-84, SAIBABAPUNTHA ROAD, HUKUMPETA, RAJAHMUNDRY RURAL, EAST GODAVARI, ANDHRA PRADESH - 533107.RNI APBIL/26/A4072.email sobhangunipe@gmail.com.cell 9848899351.